



2వ పేజీలో..

## యాదాద్రి ఆలయంలో చింతపండు చోరీ ఘటనపై హై లెవెల్ కమిటీతో ..

# విచారణ ప్రారంభం

విచారణ అనంతరం దేవాదాయ శాఖకు నివేదికను అందించనున్న అధికారులు


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 17, జూన్ 2025 16 పేజీలు


## లాభసాటి పంటలపై రైతులు..

# దృష్టి సారించాలి

**సీఎం రేవంత్ రెడ్డి**



**భువనగిరి జూన్ 16 ప్రభాతవార్త:** లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు రైతు వేదిక నుంచి హాజరయ్యారు.

ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం



2 లో..




2 లో..

బ్యాంకుల్లో రుణాలు పొందేందుకు సిద్ధమైన రైతులు

పెట్టుబడి సాయం కోసం ఎదురుచూపులు

పిల్లలకు స్కూల్ ఫీజుల చెల్లింపు సమయం ఇదే

ఒకేసారి మీద పడిన రెండు రకాల ఖర్చులు

వానాకాలం పంటల సాగు అంచనా

కార్యాచరణ సిద్ధం చేసిన అధికారులు

# పెట్టుబడులకు.. వేళాయే

జూన్, జులై మాసాలు వ్యవసాయ పెట్టుబడుల సమయం

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)**
మృగశిర కార్తె ప్రవేశించిందంటే పలు పనులకు పెట్టుబడులు పెట్టక తప్పదు. ఈనెల 8 న మృగశిర కార్తె ప్రవేశించింది. వాతావరణము చల్లబడింది. రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. దుక్కులు దున్నటం ప్రారంభించారు. జీలుగ విత్తనాలు చల్లారు. ఈ నెలాఖరు నాటికి వ్యవసాయ పనులు మరింత పుంజుకుంటాయి. ఇక రైతులు పంటల సాగుకు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యారు. మెట్ట, మా గాని పంటలు సాగు చేయాలంటే పెట్టుబడులు



3వ పేజీలో..

## గుప్తనిధుల బంగారం పేరుతో మోసం చేస్తున్న

# ఇద్దరు అరెస్టు

**నల్లగొండ ప్రతినిధి, జూన్ 16 , ప్రభాతవార్త:**
ఇటీవల బంగారం ధర విపరీతంగా పెరగటంతో అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు సెల్ ఫోన్ లలో, గ్రామాల్లో ,పట్టణాల్లో పరిచయం పెంచుకుని తమకు తవ్వకాల్లో గుప్తనిధులు ,పాతబంగారం దొరికిందంటూ మోసాలకు పాల్పడుతున్నారని , మల్టీ లెవెల్ గోల్డ్ మార్కెటిం గ్ పేరుతో బురిడీ కొట్టించే వారిపట్ల అప్రమతంగా ఉండాలని

నాలుగు లక్షల నగదు, మూడు సెల్ ఫోన్లు, అర గ్రాము బంగారం స్వాధీనం

తక్కువ ధరకు బంగారం అమ్ముతానని వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

డీఎస్పీ, కె. శివరాంరెడ్డి

## లాభసాటి పంటలపై రైతులు దృష్టి సారించాలి

### (మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు.గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏ.ఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు తప్పుతుందని, భూసారం పెరుగుతుందని అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జోన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్ల, రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు. ఉచిత విద్యుత్తు ,నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూదేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రెవిన్యూ జిల్లా ఆదనపు కలెక్టర్ జి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పెట్టుబడులకు వేళాయె

### (మొదటి పేజీ తరువాయి..)

పెట్టక తప్పదు. ఎక్కువగా వ్యవసాయ పంటల సాగుకు పెట్టుబడులు జూన్, జూలై మాసాల్లో పెడుతుంటారు. ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసుకుని వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే వ్యవసాయ బావులు, బోర్ల కింద వానాకాలం వ్యవసాయ పనులు వేగవంతమయ్యాయి. సన్న చిన్న కారు రైతులు పెట్టుబడులు పెట్టేందుకు డబ్బులు లేక బ్యాంకులలో రుణం తీసుకుంటున్నారు. ఈ మేరకు బ్యాంకుల చుట్టూ ప్రదక్షణం చేస్తున్నారు. రైతు భరోసా పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈనెల 25 నుంచి ప్రభుత్వము రైతుల ఖాతాల్లో ఎకరానికి 6000 రూపాయలు పెట్టుబడి సాయం కింద జమ చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రకటించింది. వరితోపాటు మెట్ట పంటలైన కంది, పెసర, మొక్కజొన్న, వేరుశనగ, పత్తి తదితర పంటలను సాగు చేస్తారు. ఇందుకు పెట్టుబడి అవసరం ఉండటంతో రైతులు అప్పులు చేయడంతో పాటు బ్యాంకుల నుండి రుణాలు పొందక తప్పడం లేదు. మరోవైపు ఈ నెల 12న వేసవి సెలవులు అనంతరము విద్యాసంస్థలు పున ప్రారంభమయ్యాయి. ప్రైవేటు విద్యాసంస్థల్లో పిల్లలను చదివించాలంటే తల్లిదండ్రులు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టక తప్పదు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల మోత మోగుతుంది. అయినప్పటికీ తల్లిదండ్రులు మాత్రం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపడంతో పెట్టుబడి పెట్టక తప్పదు. ఫీజులు తల్లిదండ్రులకు భారంగా పరిణమించాయి. ప్రైవేటు పాఠశాలల్లో నోటు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫామ్ అన్ని ప్రైవేట్ యాజమాన్యాలు అందజేస్తుండడంతో పెట్టుబడి పెరుగుతుంది. దీంతో ఫీజులు తడిసి మోపెడు అవుతున్నాయి. ఎల్కేజీ విద్యార్థికి సంవత్సరానికి 40 నుంచి 50 వేల రూపాయలు ఖర్చు వస్తుంది. పదవ తరగతి పూర్తి చేసేసరికి ఖర్చు మరింత పెరుగుతుంది. దీంతో పెట్టుబడి పెట్టక తప్పడం లేదు. ప్రైవేటు విద్యాసంస్థలు కూడా పుట్టగొడుగుల మాదిరిగా పుట్టుకొస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య తగ్గుతుంది. అయినప్పటికీ ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, పాఠశాలల్లో సౌకర్యాల కల్పన, మధ్యాహ్న భోజనం, పాఠ్య నోటు పుస్తకాల పంపిణీ, యూనిఫామ్ అందజేస్తున్నారు. ఏమాత్రం పెట్టుబడు లేకుండా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవచ్చు. కానీ ప్రైవేటు పాఠశాలల మోజులో పడి జాయిన్ అవుతుండడంతో తల్లిదండ్రులకు ఫీజుల చెల్లింపు తలకు మించిన భారంగా తయారయింది. ఇది ఇలా ఉండగా రెండు ఖర్చులు ఒకటేసారి రావడంతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతుంది. ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. రోహిణి కార్తె ప్రారంభం కావడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం సాగు ఎకరాల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. అందుకు అనుగుణంగా రైతులు వ్యవసాయ పనులు చేపట్టనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1781 గ్రామాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486, నల్లగొండ జిల్లాలో 868, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో వానాకాలము పంటల సాగు అంచనా వివరాలను అధికారులు సేకరించి సిద్ధంగా ఉంచారు. వరి తో పాటు మెట్ట పంటలు ఎన్ని ఎకరాల్లో వేస్తున్నారు నిర్ణయించారు. సూర్యాపేట జిల్లాలో 6,13,000 ఎకరాల సాగు భూమి ఉంది.3, 03,767 మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. గతంలో పంటల సాగుకు యంత్రాలు ఉపయోగించేవారు కాదు. ప్రస్తుతము యంత్రాలను విరివిగా వాడుతుండడంతో పెట్టుబడి ఖర్చు పెరుగుతుంది. దున్నటం మొదలుకొనినాట్లు వేసి, కలుపు తీసి, వరి కోతలు తదితర పనులన్నీ యంత్రాల సహాయంతోనే చేస్తున్నారు. దీంతో పెట్టుబడి పెరుగుతుంది. ఈ ఏడాది సూర్యాపేట జిల్లాలో6,17,480 ఎకరాలలో వివిధ పంటలు సాగు చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వానాకాలం సాగులో భాగంగా ఓరి 4,85,125 ఎకరాలలో వేయనున్నారు. పత్తి 91,000 ఎకరాలు, మొక్కజొన్న 45 ఎకరాలు, కంది 26 50 ఎకరాలు, పెసర 2,700 ఎకరాలు, వేరుశనగ 400 ఎకరాలు, మిరప 15వేల 150 ఎకరాలు ఇతర పంటలు 150 ఎకరాలలో సాగు చేసే విధంగా అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. వీటన్నిటికీ పెట్టుబడి పెట్టుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఒకవైపు వ్యవసాయ పనులకు రైతులు పెట్టుబడి పెడుతుండగా మరోవైపు పిల్లల చదువులకు ఫీజులు చెల్లించేందుకు గానుతల్లిదండ్రులు పెట్టుబడి పెట్టే పనుల్లో నిమగ్నమయ్యారు. జూన్, జులై రెండు మాసాలు పెట్టుబడుల కాలంగా చెప్పవచ్చు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ ఎం.హనుమంతరావు

**భువనగిరి, జూన్ 16 ప్రభాతవార్త**

ప్రజల నుండి నేరుగా వచ్చిన వినతులను పరిష్కరించడమే ప్రభుత్వ బాధ్యత అని జిల్లాకలెక్టర్ డా. హనుమంతరావు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో జిల్లా ప్రజల నుంచి వచ్చిన 59 సమస్యల దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలు ఆశగా ప్రభుత్వానికి అర్జీలు ఇస్తే, వాటిని పట్టించుకోవడమే నిజమైన పాలన. సంబంధిత శాఖలు సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా, నిష్పాక్షికంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం కలెక్టర్ హనుమంతరావు జిల్లా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు ప్రధాన సమస్యలపై కార్యాచరణ ఖరారు చేశారు:ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమాల ద్వారా ప్రజలకు పాలన నేరుగా అందుతుందన్న నమ్మకం బలపడుతోందని నిర్వాహకులు తెలిపారు.

## యాదాద్రి ఆలయంలో చింతపండు చోరీ ఘటనపై హై లెవెల్ కమిటీతో విచారణ ప్రారంభం

**యాదగిరిగుట్ట జూన్ 16 ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో గత నెల 28వ తారీఖున స్వామి ప్రసాద తయారీ కేంద్రంలో జరిగిన చింతపండు చోరీ సంఘటనపై దేవాదాయ శాఖ కమిషనర్ యాదాద్రి ఆలయ ఈవో వెంకట్రావు ।తిళీ. ఫైవ్ మాన్ కమిటీతో విచారణ ప్రారంభించారు ఫైమాన్ కమిటీ నివేదిక అనంతరం. సమగ్ర విచారణ కోరుతూ దేవాదాయశాఖ ఐదుగురు అధికారులతో హై లెవెల్ కమిటీ విచారణకు ఆదేశించిన దేవాదాయ శాఖ ఈ సందర్భంగా సోమవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో హై లెవెల్ కమిటీ సభ్యులతో విచారణ ప్రారంభించిన అధికారులు.ఫైవ్ మెన్ కమిటీ ఇచ్చిన రిపోర్టు ని ఈ కమిటీ స్టడీ చేయనుంది. విచారణ అనంతరం నివేదికను దేవాదాయ శాఖకు అందించనున్నారు. విచారణలో అసలు నిందితులను గుర్తించి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు భక్తులు కోరుతున్నారు

# గుప్తనిధుల బంగారం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు అరెస్టు

**నాలుగు లక్షల నగదు, మూడు సెల్ ఫోన్లు, అర గ్రాము బంగారం స్వాధీనం .**
**తక్కువ ధరకు బంగారం అమ్ముతానని వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి .**
**డీఎస్పీ, కె. శివరాంరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి, జూన్ 16 , ప్రభాతవార్త:** ఇటీవల బంగారం ధర విపరీతంగా పెరగటంతో అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు సెల్ ఫోన్ లలో, గ్రామాల్లో ,పట్టణాల్లో పరిచయం పెంచుకుని తమకు తవ్వకాల్లో గుప్తనిధులు ,పాతబంగారం దొరికిందంటూ మోసాలకు పాల్పడుతున్నారని , మల్టీ లెవెల్ గోల్డ్ మార్కెటిం గ్ పేరుతో బురిడీ కొట్టించే వారిపట్ల అప్రమతంగా ఉండాలని నల్లగొండ డీఎస్పీ కె శివరాం రెడ్డి ప్రజలను కోరారు. బంగారం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న అంతరాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసినట్లు సోమవారం నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో చెప్పారు . ఆయన తెలిపిన వివరాల ప్రకారం గతేడాది నవంబరు 8 న నల్లగొండ వన్ టౌన్ లోని దేవరకొండ రోడ్ లో ని అన్స్వి మెడికల్ షాప్ కు మహిళతో కలిసి ఒక వ్యక్తి వచ్చి మందులు కావాలని యజమాని వేముల రాజు ని అడిగారు . మందులు ఇస్తుండగా తన పేరు రవి అని ఒంగోలు జిల్లా నుంచి వచ్చి బిల్డర్ గా పని చేస్తున్నానని తమకు తవ్వకాల్లో పాతబంగారం దొరికిందంటూ తక్కువ ధరకు విక్రయిస్తానని కావాలంటే పరీశంచుకోమని తొలుత తమ వద్ద ఉన్న అసలు బంగారు బిళ్ళని చూపించి నమ్మించారు. జువెలర్స్ షాప్ కు వెళ్లి పరీక్షించగా అది ఒరిజినల్ బంగారం అని తెలిసింది. తమ దగ్గర 22 తులాల బంగారం బిస్కెట్టు ఉందని రూ 5 లక్షల కు ఇస్తామని రెండు రోజుల్లో వస్తామని చెప్పి వెళ్ళిపోయారు. రెండు రోజుల తరువాత ఐదు లక్షలు ఇచ్చి ఆ బిస్కెట్ తీసుకొని జ్యూయలరీ షాప్ లో పరీక్షి స్తే అది నకిలీ బంగారం అని తెలిసింది . దీంతో మోసపోయామని గ్రహించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసుకుని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో డిఎస్పి కె శివరాం రెడ్డి ఆధ్వర్యంలో ధర్యాప్తు ప్రారంభించిన పోలీసులు డీఈఓ ఆఫీస్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తి ని అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్ కు తరలించి విచారణ చేయ్యగా ఏపి లోని గుంటూరు జిల్లా పెద్ద కాకాని కి చెందిన బత్తుల యేసు అలో నడుపుతూ జల్సాలకు అలవాటు పడి అప్పులు పాలయ్యాడు . దీంతో ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని తనకు పరిచయం ఉన్న గుంటూరు కు చెందిన లక్ష్మి ని జతగా చేసుకుని అమాయక ప్రజలకు నకిలీ బంగారం అంటగట్టి సొమ్ము చేసుకుని అక్కడనుంచి ఉడాయిస్తున్నట్లు నేరం అంగీకరించాడు . వీరిపై గతంలో కుషాయి గూడ, నల్గొండలో పలు నేరాల్లో శిక్ష పడి జైలుకు వెళ్లి నా ప్రవర్తన మార్చుకోకుండా ఇంకా నేరాలు చేస్తున్నారని డిఎస్పీ చెప్పారు. నిందితుడు నుండి నాలుగు లక్షల నగదు, అర గ్రాము బంగారం, ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ చెప్పారు .మరో కేసు లో బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారం విడిపిస్తే అదే బంగారాన్ని తక్కువ ధరకు అమ్ముతానని జ్యూయలరీ షాప్ యజమానిని నమ్మించి రూ 1,20,000 కొట్టేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు డిఎస్పీ చెప్పారు . ఆయన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా. మానకొండూరు మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన పల్లె మధుకర్ రెడ్డి ఈ నెల 11 న నల్గొండ వన్ టౌన్ పాతబస్తీలోని ఓ జ్యూయలరీ షాప్ కు వచ్చి తన బంగారం బ్యాంకులో తాకట్టు పెట్టానని విడిపిస్తే ఆ బంగారాన్నే తక్కువ ధరకు అమ్ముతానని షాప్ యజమాని చేపూరి గోపి కిషన్ ను నమ్మించాడు . దీంతో జ్యూయలరీ షాప్ యజమాని ప్రకాశం బజార్లోని యాక్సిస్ బ్యాంకులో 1,20,000 అకౌంట్లో డిపాజిట్ చేశాడు . బంగారం కావాలని అడిగితే ఎకౌంటు ఫ్రీజ్ అయిందని, తర్వాత డబ్బులు ఇస్తానని పొంతన లేని సమాదానాలు చెప్పాడు. దీంతో మోసపోయానని గ్రహించిన షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు మధుకర్ రెడ్డి ని అదుపులోకి తీసుకున్నారు . హైదరాబాదులోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో స్టాక్ మార్కెట్ డివిజన్ లో సేల్స్ మేనేజర్ గా పనిచేశాడు . జల్సాలకు అలవాటు పడి స్టాక్ మార్కెట్లో డబ్బులు పెట్టి నష్టపోయి ఉద్యోగం పోగొట్టుకున్నాడు . ఎలాగైనా ఈజీగా డబ్బులు సంపాదించాలని బ్యాంకులో ఉన్న బంగారాన్ని డబ్బులు ఇస్తే విడిపించి తక్కువ ధరకు అమ్ముతానని మాయ మాటలు చెప్పి ఫతేనగర్, జూబ్లీహిల్స్, మిర్యాలగూడ ,నిజామాబాద్ వన్ టౌన్ లో పలువురుని మోసం చేసి డబ్బులు ఎకౌంట్లో డిపాజిట్ చేయించుకుని జల్సా లు చేస్తుండేవాడని చెప్పారు . పోలీసులు కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తే సెటిల్మెంట్ చేసుకొని బెయిల్ పై బయటకు వచ్చి ఇటీవల విశాఖపట్నంలో ,సిద్దిపేట , ఉప్పల్ ,నల్గొండ వన్ టౌన్ల లో పలువురిని మోసం చేసినట్లు ... ఇతని వద్ద నుండి రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని జైలుకు తరలించినట్లు డిఎస్పీ చెప్పారు . ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ,నేరుగా గాని సంప్రదించి, బంగారం తక్కువ ధరకు అమ్ముతానని మాయమాటలు చెబితే, ఎట్టి పరిస్థితులలో నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ,అలాంటి వారు తారసపడితే 100కి గాని సమీపంలోని పోలీస్ స్టేషన్ గాని సమాచారం అందించాలని కోరారు . బంగారం కేసులను చేదించిన సిసిఎస్ సిఐ జితేందర్ రెడ్డి, వన్ టౌన్ సి ఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు శివ, సైదులు, శంకర్, సిబ్బంది రబ్బాని, శ్రీకాంత్, షకీల్ ల జిల్లా ఎస్పీ అభినందించినట్లు డీఎస్పీ, కె. శివరాంరెడ్డి చెప్పారు .

## జూలై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**సిఐటియు జిల్లా నాయకులు ఎస్. కె బషీర్**



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 16** 11 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నల్గొండ జిల్లా నాయకులు ఎస్ కె.బషీర్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం నాడు నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో మున్సిపాలిటీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు కవచ కుండలాలు లాంటి 34 కార్మిక చట్టాలను తొలగించి దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని కేంద్రం చూస్తుందని దీనికి వ్యతిరేకంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో మునిసిపాలిటీ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వేతన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. 26 వేల రూపాయల కనీస వేతన చట్టం అమలు చేస్తూ పిఎఫ్, ఈఎస్ఐ ని వర్తింపజేయాలని కోరారు. మున్సిపాలిటీ కార్మికులకు ప్రతినెల ఆదివారాలు సెలవు ఇవ్వాలని అన్నారు. 10 లక్షల రూపాయల మేరకు హెల్త్ ఇన్సూరెన్స్ దానితోపాటు హెల్త్ కార్డులను మున్సిపాలిటీ కార్మికులకు వర్తింప చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు అనారోగ్యం బారిన పడకుండా అవసరమైన వస్తువులను అందజేయాలన్నారు. అనంతరం మున్సిపాలిటీ కార్మికుల సంక్షేమ సంఘాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శివ, ఉపాధ్యక్షులుగా నాగ భాస్కర్, కార్యదర్శిగా తాహెర్,మహిళా ఉపాధ్యక్షురాలుగా ఏ బాలమ్మ,సహాయ కార్యదర్శులుగా వెంకటరెడ్డి మహిళా సహాయ కార్యదర్శిగా మణి తదితరులను ఎన్నుకున్నారు.

## బస్సు పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

**పెద్దవూర జూన్ 16 ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ విద్యార్థుల బస్ పాస్ చార్జీలపై 20 శాతం పెంపు వలన పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని వెంటనే పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువు నిమిత్తం ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్లి చదువుని కొనసాగిస్తున్న పరిస్థితి ఉందని,ఇప్పటికే పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోడానికి సౌకర్యాలు లేకపోయినా ప్రభుత్వ కళాశాలలు చదువుతూ తమ చదువును కొనసాగిస్తున్నటువంటి తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా బస్ చార్జీలు పెంపుతో పేద విద్యార్థుల పై మరింత భారం పడుతుందన్నారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతానికి పైగా పెంచుతున్నామని ఆర్టీసీ సంస్థ ప్రకటించినదని విద్యార్థులు బస్సు పాస్ ధర 20!! పెంపును అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ వ్యతిరేకిస్తుందన్నారు. బస్ పాస్ ధరలు పెంచడం ఎంతవరకు సబబు అని అన్నారు.విద్యార్థుల పెంచిన బస్సు పాస్ ధరలభా విద్యార్థుల పెంచిన బస్ పాసులు ధరలు తగ్గించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## నేరాలు-దారుణాలు

## మారేపల్లి లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 16:**



అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సోమవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసాలు, అన్నప్రసాదనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఒ ఉదయశ్రీ, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతి, అంగన్వాడి సూపర్వైజర్ సరిత, అంగన్వాడి టీచర్ శిరీష, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

**పెద్దవూర జూన్ 16 ప్రభాతవార్త**



అనుసంధాన ప్రారంభోత్సవ కార్యక్రమంను రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం సాయంత్రం గం. 5:30ని, మన రైతు వేదిక తుంగతుర్తి పెద్దవూర,పర్వేదుల యందు వర్చువల్ గా ప్రారంభించారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అందించే సూచనలు, సలహాలు రైతులందరూ విని సద్వినియం చేసుకునే విధంగా రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగింది. ఆధునిక పంటల సాగు, పంటల యాజమాన్యం, నూతన సాంకేతిక ద్వారా వ్యవసాయ సాగు తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికీ అప్పుడు అందించే సూచనలు సలహాలు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేయుచున్న రైతు సంక్షేమ పథకాల అభివృద్ధి కార్యక్రమాలపై రైతులు తెలియజేసేందుకు గాను మన ముఖ్యమంత్రి వర్యులు.రేవంత్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులు హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ మండల తహసిల్దార్ శ్రీనివాస్, మండల ఎంపీడీవో ఉమాదేవి, మండల ఎమ్మెస్ ఓ హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆంజనేయులు స్వాతి దేవా మధుకర్ నరేష్ మరియు రైతులు పాల్గొన్నారు

## అమరవీరుడు ఉన్నం చెన్నకేశవులు సేవలుచిరస్మరణీయం



**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 16**

నిడమనూరు మండల కేంద్రానికి చెందిన జాతీయ క్రీడ కారుడు అమర వీరుడు ఉన్నం చెన్నకేశవులు మరణం వెలకట్టలేని దని సోమవారం ప్రొబిషన్ ఎస్సై కే నాగేంద్ర మాటా్ుడుతూ చెన్నకేశవులు చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ వారందరూ వీరమరణం చెందిన వారి సేవలను కొనియాడారు జూన్ 16 మేళ్లచెరువు మండలం నెమలిపురి గ్రామంలో నక్సల్స్ మందు పాత్ర లో వీరమరణం చెందినారు. సోమవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో చెన్నకేశవులు చిత్రపటానికి పూలమాలవేసి వాళ్ళ అర్పించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జోజి, రమేష్ లు, ఉన్నం చిన్న వీరయ్య, ఈశ్వర్ ప్రసాద్, ఉషా కిరణ్, ఏ భాస్కర్, బొల్లం శ్రీనివాస్ యాదవ్, వినీల్ రెడ్డి, షహీద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ క్రీడా పాఠశాలలలో ప్రవేశాలకై ఎంపిక

***కోదాడ జూన్ 16 ప్రభాతవార్త:***

హకీంపేట్, కరీంనగర్ ,ఆదిలాబాద్ లలో గల తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 2025 26వ సంవత్సరానికి నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థినీ విద్యార్థుల మండల స్థాయి ఎంపిక ఈనెల 19న గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించబడునని మండల విద్యాధికారి సలీం షరీఫ్ సోమవారం తెలిపారు. ప్రవేశానికి అర్హులైన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకోవాలన్నారు. క్రీడా పాఠశాలలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుంది.19 జూన్ వరకు మండల స్థాయి ఎంపిక, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో 23 జూన్ నుండి 26 జూన్ వరకు, అందులో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జూలై 1 నుండి జులై 5వరకు ఎంపిక జరుగుతుందన్నారు.హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ పాఠశాలలలో ప్రతి పాఠశాల యందు బాలురకు 20 సీట్లు బాలికలకు 20 సీట్లు అందుబాటులో ఉంటాయన్నారు మొత్తం 120 సీట్లకు ఈ ఎంపిక జరుగుతుందన్నారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్,6 !! 10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో , వర్టికల్ జంప్,ఫ్లెక్సి బిలిటీటెస్ట్ ,ఎత్తు ,బరువు, మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు గాను ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.వయసు ధృవీకరణ ,బోన్ అబ్ నార్మలిటిస్ లో మెడికల్ పరీక్షలునిర్వహిస్తారు. 8 నుండి 9 సంవత్సరాలు వయసు కలిగినవారు ఈ పోటీలకు అర్హులన్నారు. జూన్ ఏడు నుండి నుండి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలయ్యింది. విద్యార్థిని విద్యార్థులు తమ మొబైల్ నుండి కానీ, [illegible] లో తమ వివరాలు నమోదు చేసుకోనవచ్చన్నారు. అదేవిధంగా ఈ ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారం కొరకు ఒక ప్రత్యేక క్యూఆర్ కోడ్ ను కూడా రూపొందించి విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉంచడం జరిగింది. విద్యార్థులు తప్పనిసరిగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# బడి ఈడు పిల్లలు పనిలో ఉండకూడదు

***కోదాడ, జూన్ 16, ప్రభాతవార్త :***




బడి ఈడు పిల్లలు పనిలో ఉండకూడదని , బడిలో ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలకార్మిక నిర్మూలన అనే అంశంపై నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాతూపిల్లల రక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తెచ్చాయని, అందులో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం ఒకటన్నారు.పిల్లలను పనిలో పెట్టుకుంటే యాజమానులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని,పిల్లలను పనిలో పెట్టుకున్నవారికి లేబర్ అధికారులు జరిమానాలు విధిస్తారన్నారు.పిల్లలు ఏదైనా ప్రమాదంలో ఉంటే 1098 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాలన్నారు.పిల్లలు సెల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలి,వాటికి బానిసలు కావద్దన్నారు.తరగతి గదిలో పాఠాలు వింటూ,మీ సీనియర్స్ ను,మంచి ఉన్నతస్థాయి ఉద్యోగులను చూసి,ఉపాద్యాయులు చెప్పే విషయాల ద్వారా ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని ఆమె కోరారు. పొక్సో చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం,బాల్య వివాహాల నియంత్రణ చట్టం,విద్యా హక్కు చట్టం,బాలల హక్కుల రక్షణ చట్టాలు అనేకం ఉన్నాయని,మీరు చట్టపరిధిలో చట్టాలకు లోబడి నడుచుకుంటే భవిష్యత్ బాగుంటుందన్నారు.బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డిబీ. సత్యనారాయణ, అడిషనల్ పి.పి.సిలివేరు వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శేషారత్నం,హైస్కూలు ఇంచార్జీ హెడ్ మాస్టర్ డి. మార్కండేయులు, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, హేమలత, మంద వెంకటేశ్వర్లు, సెగ్గెం. వెంకటాచలం,దొడ్డ శ్రీధర్,మండల లీగల్ సర్వీస్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్లు,ఉపాధ్యాయులు బడుగుల సైదులు,ఖాజామియా,ఎం.బ్రహ్మ, విధ్యార్డులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

***మునగాల జూన్ 16 ప్రభాతవార్త***




రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్ర రైతాంగం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బస్తాకు 500 బోనస్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజుగా చేసేందుకు కృషి చేస్తుందని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు, సోమవారం మండల పరిధిలోని ఆకు పాముల గ్రామంలో రైతు వేదిక నందు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1031 రైతు వేదికల అనుసంధానంగా నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని, వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగాన్ని అన్ని రకాలుగా ఆర్థికంగా ఆదుకునేందుకు తమ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది అన్నారు.గత ప్రభుత్వం కన్నా రాష్ట్ర రైతాంగానికి అన్ని రకాలుగా మేలు చేకూర్చే సరికొత్త సంక్షేమ కార్యక్రమాల అమలుతో ముందుకు పోతుందన్నారు.రాష్ట్ర రైతాంగం వ్యవసాయం సాగు పండుగల మారిందని ఆమె తెలిపారు. రైతు లేనిదే రాజ్యం లేదని రైతుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం ఎన్ని కోట్లు ఖర్చుపెట్టినా అది రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో ద్రోహం చేస్తుందని తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కాగా మండల కేంద్రంలోని స్థానిక మునగాల రైతు వేదిక క్లస్టర్ నందు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు.ఆయన స్థానిక రైతులతో కలిసి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ చూశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వ్యవసాయ పంటల సాగు చేస్తూ అధిక లాభాలు గడించాలన్నారు,ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శిరీష, తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్,ఏడిఏ ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి బి రాజు, ఎంపీఓ నరేష్, ఆర్ఐ రామారావు, ఏఈఓలు రేష్మ, రమ్య తేజ, భవాని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

***నడిగూడెం, జూన్ 16, ప్రభాతవార్త:***

ఎమ్మెల్యే నలమాదా పద్మావతి రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ముందస్తుగా స్థానికంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. పద్మావతి రెడ్డి రాజకీయంగా మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. అందరూ ఎమ్మెల్యేకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## కోదాడ




# లెక్చరర్ల ప్రచారం



***నడిగూడెం, జూన్ 16, ప్రభాతవార్త:***

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు సోమవారము అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా మండలంలో ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో పదవతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను కలిసి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు. ఆటో ఏర్పాటు చేసుకొని ఇంటింటి ప్రచారం చేపట్టారు. అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ విజయ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్లు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో 53 దరఖాస్తులు

***నడిగూడెం, జూన్ 16, ప్రభాతవార్త:***



మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో సోమవారము భూభారతి రెవెన్యూ సదస్సు జరిగింది. భూ సమస్యలకు సంబంధించి 53 దరఖాస్తులు రైతులు అందజేశారు. తాసిల్దార్ సరిత మాట్లాడుతూ సదస్సులను వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈనెల 20 వరకు గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కీసర సంబయ్య సేవలు మరువలేనివి

***చిలుకూరు జూన్ 16 ప్రభాతవార్త***



స్తిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నారాయణపురం గ్రామ మత్స్య శాఖ సొసైటీ చైర్మన్ కీసర చెంబయ్య సిపిఐ పార్టీకి మత్స్యశాఖ సొసైటీ సంఘానికి చేసిన సేవలు మరువలేనివని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం సాంబయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని సాంబయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 8 మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు ఈ సంతాన సభలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ తురక ఉపేందర్ కందుకూరి శ్రీను వెంకయ్య తదితరులు ఉన్నారు.

# కొండాపురంలో వైభవంగా గంగమ్మ జాతర

***చిలుకూరు జూన్ 16 ప్రభాతవార్త***



కొండాపురం గ్రామంలో సోమవారం యాదవుల ఆధ్వర్యంలో యాదవుల కులదైవమైన శ్రీ గంగమ్మ తల్లి జాతర వైభవంగా నిర్వహించారు. మహిళలు డప్పు వాయిద్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పించి గంపలు ఎత్తుకొని గుడుచుట్టు మూడు ప్రదర్శనలు చేసి మొక్కులు తీర్చుకున్నార యాదవులు చిన్న పెద్ద మహిళలు పురుషులు బంధువులతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం కనకయ్య యాదవ్ భాష్యం సోమయ్య యాదవ్ పైడి నాగేశ్వరరావు యాదవ్ భాష్యం వీరబాబు యాదవ్ భాష్యం ఉదయ భాస్కర్ యాదవ్ భాష్యం ఉపేందర్ యాదవ్ చల్ల నవీన్ యాదవ్ భాష్యం మల్లయ్య యాదవ్ నాయకులు బుడిగం వేనేపల్లి వెంకటేశ్వర్లు వేనెపల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

## రెండో వార్డ్ లో పారిశుద్ధ కార్యక్రమం.

*తిరుమలగిరి జూన్ 16 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో ప్రాథమిక స్కూల్ పక్కన మోరీలు, పిచ్చి మొక్కలు తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కె. అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు రామనర్సయ్య, శానిటరీ ఇన్స్ పెక్టర్లు సైదులు, శోభ, వార్డు ఆఫీసర్లు సోమయ్య, శ్రీను, నికిత, వెంకన్న, వార్డు ప్రజలు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

*తిరుమలగిరి జూన్ 16 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. కార్మికులకు ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించడానికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు,మున్సిపల్ కమీషనర్ బి.యాదగిరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మూల అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, అంబేద్కర్,హాఫీజ్, బత్తుల శ్రీను, ప్రభాస్,మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పైనుండి పడి వ్యక్తి మృతి

*తిరుమలగిరి జూన్ 16 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామ శివారులో బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది పోలీసులు అక్కడి స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం దాట్ల గ్రామానికి చెందిన కాగితం రమేష్ అతని మేనల్లుడు బేతముల రఘువీర్ ఇద్దరు కలిసి హైదరా బాదులో సుతార్ మేస్త్రి పనిచేస్తూ సోమవారం వారి సొంత గ్రామం రేపోని గ్రామానికి మోటార్ సైకిల్ పై వెళుతూ మార్గమధ్యలో తొండ గ్రామ శివారులోకి వచ్చేసరికి రఘువీర్ నడుపుతున్న మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి మట్టి కుప్పలకి గుద్దుకొని మోటార్ సైకిల్ కూర్చొని ఉన్న ఇద్దరు కిందపడి వెనకాల కూర్చొని ఉన్న రమేష్ తలకు బలమైన దెబ్బ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినాడు మృతుడి కుమారుడు కాగితం ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## అందుబాటులో వరి విత్తనాలు

*నూతనకల్.జూన్ 16 ప్రభాత వార్త...*

మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ నూతనకల్ కార్యాలయంలో కృషి విజ్ఞాన్ కేంద్రం గడ్డిపల్లి (బిపిటి 5204) సాంబ మసూరి వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఏపీఎం రమణాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 కేజీల బ్యాగ్ రూ. 1150 చెల్లించాలని కోరారు.

## డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుండి తరలించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి.

*తిరుమలగిరి జూన్ 16 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని. రెండో వార్డు నిలిబండ తండా పోయి రోడ్డు వెంట ఉన్న డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుండి తరలించి మరొకచోట ప్రజలకు దూరంగా ఏర్పాటు చేయాలని నిలబండ తండా గ్రామవాసులు మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి కి వినతిపత్రం అందజేశారు డంపింగ్ యార్డ్ రోడ్డు వెంట ఉండడం వల్ల దుర్వాసన వస్తుందని వెంటనే ఇక్కడ నుండి ఖాళీ చేయాలని వారు కోరారు లేనియెడల నిలిమన తండా గ్రామవాసులు ధర్నాలు రాస్తారోకులు చేయవలసిన పరిస్థితి వస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నరేందర్ పవర్ శంకర్ ఆ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఏఐ గ్రూపులో అడ్మిషన్లు ప్రారంభం

*సూర్యాపేట టౌన్, జూన్ 16, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫస్టియర్ బీఎస్సీ(మ్యాథమెటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్,స్టాటిస్టిక్స్) గ్రూపులో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జిన్నే రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో ప్రవేశాలకై నిర్వహించే దోస్త్ ద్వారా ఈ గ్రూపులో సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల్లో మొదటిసారిగా తమ కళాశాలలో డిగ్రీలో ఏఐ కోర్సు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.దోస్త్ థర్డ్ ఫేజ్ రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్స్ ప్రారంభమైనట్లు తెలిపారు.భవిష్యత్ లో ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ కోర్సులో అడ్మిషన్ కావాలనుకునే విద్యార్థులు దోస్త్ వెబ్ ఆప్షన్లలో తమ కళాశాలను ఎంపిక చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు కళాశాలలో నేరుగా గానీ లేదా సెల్ నెంబర్స్ 99514 17784, 95534 34186 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

పిర్యాదు దారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన



ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ .

**సూర్యాపేట జూన్ 16 ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

## వినియోగదారుల మన్ననలను పొందాలి.

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి.

*సూర్యాపేట జూన్ 16 ప్రభాతవార్త :*

వినియోగదారుల మన్ననలను పొందినప్పుడే సంస్థ అభివృద్ధి చెందుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం 60 ఫీట్ రోడ్ సమీపంలో నిర్వాహకులు నంద్యాల నాగిరెడ్డి, రణబోతు సంజీవరెడ్డి, యల్క సైదిరెడ్డి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్ఎస్ వీల్స్ అండ్ టైర్స్



షోరూమ్ ను బ్రిడ్జి స్టోన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ స్టేట్ హెడ్ వి,శశివదన్, డీఎస్పీ ప్రసన్నకుమార్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కారు యజమానులకు సేవలను అందించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ షో రూమ్ లో ఎలైన్మెంట్, బ్యాలెన్సింగ్, టైరు చేంజర్, నైట్రోజన్, సర్వీసింగ్ తమ ప్రత్యేకతని అధు నాతనమైన టెక్నాలజీతోకూడిన సేవలను అందిస్తామని తెలిపారు. కారు వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా సేల్స్ మేనేజర్ హర్ష, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు మాలోతు చంద్రు నాయక్,నాగుల వాసు, ఆలేటి మాణిక్యం,చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలి..

వర్షం కాలంలో సిజినల్ వ్యాధులు వ్యాప్తించకుండా చూడాలి..

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..



**సూర్యాపేట జూన్ 16 ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి వెళ్లి మునిసిపల్ సిబ్బంది అవగాహన కల్పించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేనారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం 14 వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 15 వ రోజు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరై వేణారెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ఇండ్లలోని కూలర్లు,టైర్లు,చెట్ల తొట్టిలలో నీరు నిల్వ ఉండు ప్రాంతాలలో మురికినీరు నిల్వ లేకుండా దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు.ఎప్పటి కప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శిధిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లలో ప్రజలు నివసించకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లి నివ సించాలని అన్నారు.గృహ, వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి,హానికరమయిన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలన్నారు.వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలి అన్నారు.నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించాలి.చిరు వ్యాపారాలు చేసుకునే వారిని గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘాలు చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవాలి.వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడంతో పాటు రానున్న వర్షా కాలంను దృష్టిలో పెట్టుకొని శిధిలావస్తలో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాల వారికీ నోటీసులు జారీచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్,డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీఎంసీ శ్వేత, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంతంగి దశరద, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్,వార్డ్ అధికారి, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,వార్డు సభ్యులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# 11 సంవత్సరాల ప్రధాని మోదీ పాలనలో ఎన్నో అద్భుతాలు

***చండూరు,16జూన్,ప్రభాతవార్త:***

ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ 11సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ అధ్యక్షతన సోమవారం సంకల్పసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా పార్టీ కార్యదర్శి బొడిగ అశోక్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్‌లు మాట్లాడుతూ నరేంద్రమోదీ దేశ ప్రధాన సేవకునిగా ఎన్నో అసాధ్యాలను సుసాధ్యం చేశారని, దేశవ్యాప్తంగా 81కోట్లకు పైగా లబ్ధిదారులకు ఉచిత రేషన్, 4కోట్లకు పైగా ఇండ్ల నిర్మాణం, 54.917 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, ఇంటింటికి మరుగుదొడ్లు, కోవిడ్ సమయంలో దేశరక్షకోసం అనేక నిధులు కేటాయించిన ఘనత మోదీదేనని కొనియాడారు. విద్య, ఉపాధి కల్పనేకాకుండా వక్ఫ్



సవరణబిల్లు, మహిళలకు 33శాతం రిజర్వేషన్, ఆయోధ్య రామమందిర నిర్మాణం, త్రిపుల్‌తలాఖ్ ఇలా ఎన్నో అద్భుతాలు చేశారని అన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచదేశాల్లో మోదీ చెరగని ముద్రవేసుకున్నారని, మోదీ ఉంటే ఏదైనా సాధ్యమేనని దేశప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని, రానున్నరోజుల్లో కేంద్రంతోపాటు రాష్ట్రంలో కూడా భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు ముదిగొండఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, జిల్లా పార్టీ నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, బోడ అంజనేయులు, రావిరాల శ్రీను, ఇరిగి ఆంజనేయులు, సామ వెంకట్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, సీనియర్ నాయకులు తడకమల్ల శ్రీధర్, కారింగు విజయ్, కోమటి ఓంకారం, పులకరం నాగరాజు, మంచుకొండ సాగర్, రావిరాల ఓంకారం, రాంశెట్టి , భూత్ అధ్యక్షుడు చిట్టిప్రోలు వెంకటేశం, కారింగు రాజు, యువమోర్చా నాయకులు భూతరాజు రామకృష్ణ, బోయపల్లి కిరణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సరితకు శాశ్వత డ్రైవర్ ఉద్యోగం ఇవ్వాలి: రవీందర్‌రెడ్డి

***గట్టుప్పల్,16జూన్,ప్రభాతవార్త:***

తెలంగాణలో తొలి మహిళా డ్రైవర్‌గా గుర్తింపు పొందిన సరితను టిజిఎస్‌ఆర్‌టిసి మిర్యాలగూడ డిపోలో శాశ్వత డ్రైవర్‌గా నియమించి, తగిన గౌరవం కల్పించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పోరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నారాయణపూర్ మండలంలోని సీత్యాతండాకు చెందిన సరిత ఢిల్లీ ట్రాన్స్‌పోర్టు కార్పోరేషన్‌లో 10సంవత్సరాలు పనిచేసి తన నైపుణ్యం, సమర్థతను నిరూపించుకున్నారని, అలాంటి మహిళా డ్రైవర్‌ను టిఎస్‌ఆర్‌టిసి శాశ్వత డ్రైవర్‌గా నియమిస్తే




తొలిమహిళా డ్రైవర్ అనే గౌరవంపొందడంతోపాటు, సంస్థకు మంచి గౌరవం దక్కుతుందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్‌కు రాష్ట్ర ఎస్‌డబ్ల్యూఎఫ్ కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. గతంలో ఎంతోమందిని సంస్థ ప్రోత్సహించి గౌరవించి, సత్కరించిందని, ప్రస్తుతం జెబిఎం సంస్థలో తాత్కాలిక ఉద్యోగిగా పని చేస్తున్న సరితకు ఆమె ప్రతిభకు అనుగుణంగా ప్రజా సేవ కలిగిన సంస్థలో శాశ్వత ఉద్యోగంలో నియమించడం ద్వారా మహిళా సాధికారతకు ఆదర్శంగా నిలపవచ్చన్నారు. నియామకంలో ఏమైనా అడ్డంకులు ఉంటే తొలగించి, సరితను వెంటనే మిర్యాలగూడ డిపోలో శాశ్వత డ్రైవర్‌గా నియమించాలని ఎస్‌డబ్ల్యూఎష్ రాష్ట్ర కమిటీ మంత్రివర్యులకు, సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేస్తుందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకే ఇవ్వాలి

***గట్టుప్పల్,16జూన్,ప్రభాతవార్త:***

ఇందిరమ్మ ఇల్లుపథకం అర్హులైన నిజమైన పేదలకే వర్తించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో సోమవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రస్తుతం జరుగుతున్న విధానంలో అనర్హులు, ముఖ్యంగా కాంగ్రెస్‌నేతల అనుచరులకు ఇళ్లు కేటాయించబడుతున్నాయని ఆవేధన వ్యక్తంచేశారు. నిబంధనల ప్రకారం



అర్హులైనవారు ధరఖాస్తు చేసుకున్నా, ఇండ్లు ఇవ్వడంలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న రైతు భరసా, రుణమాఫీ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములు, అచ్చిన శ్రీనివాస్, ఎండి రబ్బాని, పెద్దగాని నరసింహ, రావుల నరసింహ, తెలుసూరి సైదులు, ముసుకు బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



***గట్టుప్పల్,16జూన్,ప్రభాతవార్త:***

మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్‌పార్టీ కార్యకర్త వరుకుప్పల వెంకన్న భార్య పద్మ గత వారంరోజుల క్రితం మృతి చెందారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు కుటుంబాన్నిపరామర్శించి, గ్రామ బిఆర్‌ఎస్ శాఖ ఆధ్వర్యంలో రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీ తరుపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్ది ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా నాయకులు రావుల ఐలయ్య, మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేష్, వనం రమేష్, రుద్రగోని వెంకటేష్, భీమనపల్లి సైదులు, భీమనపల్లి రాజు, వరుకుప్పల మహేష్;వరుకుప్పల పెద్ద పాపయ్య, భీమనపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## నాన్‌వెజ్ విక్రయ షాప్‌లలో అధికారుల తనిఖీ



***చండూరు,16జూన్,ప్రభాతవార్త:***

మున్సిపాలిటీలో గల చికెన్, మటన్ అమ్మకందారుల షాపులపై మున్సిపాలిటీ అధికారులు సోమవారం తనిఖీ నిర్వహించారు. అమ్మకందారులు షాపులనుండి వచ్చే వ్యర్థాలను రోడ్లపైపోయడం, రోడ్డుపై పెట్టి మాంసం విక్రయించడం చేస్తున్న అమ్మకందారులకు రూ. 4వేలు జరిమానా విధించినట్లు కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ , బిల్ కలెక్టర్స్ పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం



***మర్రిగూడ,16జూన్,ప్రభాతవార్త:***

మండలంలోని యరుగండ్లపల్లి, ఖుదాబక్షపల్లి గ్రామాల అంగన్వాడీ సెంటర్‌లలో సోమవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో నూతనంగా నమోదు అయిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం. శ్రీలత, ఎస్. యశోద, కెబిపల్లి అంగన్వాడీ టీచర్స్ విఘ్నేశ్వరి, విజలక్ష్మి, సుగుణ, ఎరుగండ్లపల్లి అంగన్వాడీ టీచర్స్ , తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## నూతన మొబైల్ షాపు సెంటర్‌ను ప్రారంభం



***మర్రిగూడ,16జూన్,ప్రభాతవార్త:***

మర్రిగూడ మండల కేంద్రంలో స్థానిక బస్టాప్ ఎదురుగా జెల్లా అనూష అరవింద్ దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన మొబైల్‌షాపును సోమవారం రాష్ట్ర గీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం వారిని షాప్ యజమాని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బొడ్డు గోపాల్‌గౌడ్, గౌడ సంఘం మండలాధ్యక్షుడు పందుల రాములుగౌడ్, బిసి సంక్షేమసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుకుడపు ముత్యాలుగౌడ్, మండల అధ్యక్షుడు చెరకు శ్రీరామ్‌గౌడ్, నాయకులు కొంపల్లి నాగరాజుగౌడ్, అంభల్ల రవిగౌడ్, కర్నాటి వీరేష్, ముత్యాలు, నజీర్, శ్రీకాంత్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

***మర్రిగూడ,16జూన్,ప్రభాతవార్త:***

ఖుదాభక్షపల్లి గ్రామంలో ఇందిరమ్మఇండ్లు మంజూరు అయిన లబ్దిదారుల ఇండ్లకు సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఇండ్లను మంజూరు చేసిన మునగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి లబ్దిదారులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాతంగి నవీన్, తంవమ్మల వరప్రసాద్, నాయకులు సిరాగోని లింగమయ్య, బిచ్చల సత్తయ్య, వరికుప్పల సత్తయ్య, పోలె మహేష్, కారింగ్ నర్సింహ, రామావత్ పాండు, బోయపాక అజయ్, జిలాగోని కృష్ణ, ఊరిపక్క లక్ష్మయ్య, సిరిపంగి శ్రవణ్, భీమనపల్లి అశోక్, రాపోలు స్వామి, గండు సత్తయ్య, భీమనపల్లి వెంకటయ్య, మాదగోని పద్మయ్య, గ్రామస్తులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### రైతు వేదికలలో రైతుల కోలాహలం

### ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్. ప్రభాతవార్త. జూన్ 16** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యంగా రాష్ట్ర రైతాంగం కోసం రైతు రుణమాఫీ రైతు భరోసా సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజుగా చేసేందుకు కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు సోమవారం నగరికల్ మండల పరిధిలో గల చందుపట్ల టేకులగూడెం గ్రామాలలో రైతు వేదిక నందు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతు వేదికల అనుసంధానంగా నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు రాష్ట్ర రైతాంగాన్ని అన్ని రకాలుగా ఆర్థికంగా ఆదుకునేందుకు తమ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ప్రత్యేక బడ్జెట్ లో కేటాయిస్తుందన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది గత ప్రభుత్వం కన్నా రాష్ట్ర రహితంగానికి అన్ని రకాలుగా మేలు చేకూర్చే సరికొత్త సంక్షేమ కార్యక్రమాల అమృత ముందుకు పోతుందన్నారు రాష్ట్ర రైతాంగం వ్యవసాయం సాగు పండుగల మారిందని తెలిపాడు రైతు లేనిదే రాజ్యం లేదని రైతుల సాక్ష ్యం కోసం వారి అభివృద్ధి కోసం ఎన్ని కోట్లు ఖర్చుపెట్టిన అది రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు రైతు వేదికలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రైతుల పెద్ద ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి సందేశాన్ని



వీక్షి ంచి ఆసక్తిగా విన్నారు ముఖ్యమంత్రి నేరుగా పలువురు రైతులతో మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా వరి పంటకు బోనస్ తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు అందరికీ ఏకకాలంలో రైతు భరోసా మొత్తాలను ఎటువంటి పరిమితులు లేకుండా రైతుల ఖాతాల్లో ఈరోజు నుండి జమ చేస్తామని చేసిన ప్రకటనల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు రైతు వేదికలలో ఎమ్మార్వో జమీర్ హుస్సేన్ ఎంపీడీవో వెంకటయ్య మండల వ్యవసాయ అధికారి జాన్మియా మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శివ శివ..ఏమిటి మీ దేవాలయ వంశీకృష్ణ పరిస్థితి

### అయ్యా అధికారులు నాపై స్పందించరా?

### అంతే దీటుగా సమస్యలు అవినీతి ఆరోపణలు

### అన్నిట్లో కూడా చెరువుగట్టు రికార్డులను బద్దలు కొడుతుంది.



**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 16** శంభో హర హర అంటూ నిత్యం తెలంగాణలోని శైవ క్షేత్రమైన చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వరుని దర్శించు కునేందుకు తెలంగాణ నుండి పెద్ద ఎత్తున జనం తరలి వస్తుండటంతో చెరువుగట్టు మహా పుణ్యక్షేత్రంగా విరాధిల్లుతుంది దేవాలయంలో పనిచేసి సీనియర్ ఉద్యోగి వంశీకృష్ణ రావు స్వయంగా తాను జీతం లేక ఆకలితో అలమటిస్తూ రోడ్ ఎక్కడం అందరినీ ఆకర్షిస్తుంది. 2014లో చెరువుగట్టు దేవాలయంలో విధుల్లో చేరిన వంశీకృష్ణ దేవాలయ కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ 2023 వరకు రెగ్యులర్గా విధులు నిర్వహిస్తూ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, తిరిగి గత నాలుగు నెలలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న దేవాలయ ఉన్నతాధికారులు తనపై కక్ష కట్టి ఎలాంటి జీతం ఇవ్వట్లేదని తన కుటుంబం నిత్యం తినడానికి కూడా తిండి లేకుండా అలమటిస్తున్నారని అనారోగ్యంతో బాధపడుతూ సమీప డాక్టర్కు చూపించుకోవడానికి కూడా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని వారు క్షమాగుణం లేకుండా కఠినంగా ప్రవర్తిస్తున్నారని మండలంలోని జర్నలిస్టులను విన్న వించుకుంటూ... "పాదాభివందనాలు అన్నా వార్త రాయండి,నా గోడు ప్రజలకు వినిపించండి దేవాలయంలో జరుగుతున్న అవినీతి పనులు వంటి విషయాల గురించి ప్రజలకు తెలిసే విధంగా ప్రచరించండి" అంటూ ఆవేదనతో కోరారు. చెరువుగట్టు దేవాలయంలో ఆగమ గోచరంగా ఏర్ప డిందని తాను ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో ఎంతోమంది జిల్లా కలెక్టర్,ఆర్ డి ఓ కి,దేవాదాయ శాఖకు చెరువుగట్టులో జరుగుతున్న అవినీతిలపై ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు విచారణ జరిపి అప్పటికి అక్కడ ఉన్న ఉన్నతాధికారులు ఎవ్వరు కూడా మారడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గతంలో వంశీకృష్ణ చేసిన సేవలను గుర్తించి ఇప్పటికైనా అతని జీవితం నిలబెట్టాలని జీతభత్యాలను అందించాలని లేదంటే తాను తన పిల్లలతో సహ ఆత్మహత్య చేసుకుంటారని జర్నలిస్టులకు విన్నవించారు. వివరణ కోసం : దేవాలయ కార్య నిర్వాహధికారి నవీన్ కు చరవాణిలో మాట్లాడడానికి కాల్ చేయగా తాను ఎత్తకుండా, సమాధానం చెప్పవలసి వస్తుందనే ఆలోచనతో ఫోన్ ఎత్తలేదు. దీనికి అర్థం ఏమిటి.......?

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని 17 న జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

**ప్రభాతవార్త నకిరేకల్ జూన్16** ఆపరేషన్ కగార్ పేరుతో మోడీ ప్రభుత్వం గత 17 నెలల కాలం నుండి అత్యంత దుర్మార్గంగా మావోయిస్టులు, ఆది వాసీలపై యుద్ధం చేస్తూ 541 మంది పైగా హత్య గావించిందని తక్షణమే శాంతి చర్చలు జరపాలని,యుద్ధ ప్రక్రియను నిలిపివేయాలని నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈనెల 17న హైదరాబాదులో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ను నకిరేకల్ మెయిన్ సెంటర్లో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి వీరస్వామి అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవిలు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని, చట్టాలకు తిలోదకాలిస్తూ ఆదివాసులు, మావోయిస్టులపై హత్యాకాండను కొనసాగిస్తూ నరమేధాన్ని సృష్టిస్తుందని అన్నారు. విదేశీ, బహుళ జాతి, కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను అప్ప చెప్పుటకు కుట్ర పన్నుతూ ఆదివాసీలపై, మావోయిస్టులపై హింసకు పాల్పడుతుందని అన్నారు, మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు గారిని చంపిన మరసటి రోజున రెండున్నర వేల ఎకరాల భూములను, చెట్లను ఆదానికి అప్పజెప్పడం లోనే ఈ దేశ ప్రజలకు అర్థమైందని అన్నారు, ఆదివాసీలకు గిరిజనులకు ఉన్నటువంటి చట్టబద్ధహక్కులైనా 1/70, పిసా చట్టం,అటవీ సంరక్షణ చట్టాలను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని, ఈ దేశ ప్రజలను సంపుక తింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యుద్ధాన్ని నిలిపివేసి, ఆదివాసీలు, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, రాజ్యాంగ బద్ధమైన, చట్టబద్ధమైన నిబంధనలు మోడీ ప్రభుత్వం అనుసరించేటట్లుగా ఒత్తిడి తీసుకురావడానికి మావో యిస్టులతో శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగి రావాలని ఈనెల 17 న హైదరాబాదులో జరిగే మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యావంతులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,ఈ కార్య క్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు గజ్జి రవి పుట్ట సత్యం పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు సైదులు, టిఆర్ఎస్ మండల నాయకులు సైది రెడ్డి, యనాల లింగారెడ్డి,మానవహక్కుల వేదిక జిల్లా నాయకులు, వెంకటరమణ,జానపాటి దేవయ్య,నరేష్ పాల్గొన్నారు.






## మృతుడి కుటుంబానికి నగదు అందజేత

*చిట్యాల రూరల్, జూన్ 16, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మంకాల మల్లయ్య ( గ్రామపంచాయతీ కార్యాలయం అటెండర్) ఇటీవల మృతి చెందగా సోమవారం మృతుడి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ ఆపార్టీ నాయకులతో కలిసి హాజరై మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు రూ. 5వేలు నగదును ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఏనుగు సుధాకర్ రెడ్డి, దేశబోయిన మల్లేష్, మేడబోయిన సత్తయ్య, మంకాల లింగయ్య, చింతకింది వెంకటేష్, దేశబోయిన సత్తయ్య, మేడి రాజు, వట్టిపెల్లి మల్లేష్, గోలి నరేష్, దేశబోయిన మురళి, తాటికొండ బుచ్చమయ్య, నందిపాటి యాదయ్య, వెన్నపూసల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కిష్టయ్య మృతదేహానికి దైద ఘన నివాళి

*చిట్యాల రూరల్, జూన్ 16, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దొడ్డి కిష్టయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధానకార్యదర్శి దైద రవీందర్ ఆపార్టీ శ్రేణులతో కలిసి సోమవారం ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి కిష్టయ్య మృత ´దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు నగదు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చికిలంమెట్ల సైదులు, సీనియర్ నాయకులు జోగు చంద్రమోళి, చికిలంమెట్ల పెద్ద బక్కయ్య, దొడ్డి రవి, ముత్తయ్య, సైదులు, ఎస్ కే సలీం, దొడ్డి భిక్షం, శ్రీను, శ్రీనివాస్, సురేష్, ప్రసాద్, ఈశ్వరయ్య, రామలింగయ్య, శంకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లి ఆదర్శ పాఠశాలలో పీజీటీ ఫిజిక్స్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

*ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 16*

మండల పరిధిలోని కేతేపల్లి ఆదర్శ పాఠశాలలో 9, 10 మరియు ఇంటర్మీడియట్ తరగతులకు ఫిజిక్స్ బోధించుటకు పీజీటీ ఫిజిక్స్ పోస్ట్ ఖాళీగా ఉన్నది. ఈ పోస్ట్ కు గంటల ప్రాతిపదికన బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 19వ తారీఖు వరకు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు ఎమ్మెస్సీ ఫిజిక్స్ బీఈడీ పరీక్షలో కనీసం 50!! మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మమత తెలిపారు, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 21వ తేదీన డెమో, ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## పాఠశాలల ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

పెద్దవూర జూన్ 16 ప్రభాతవార్త



పాఠశాలల ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంఈఓ తరి రాము అన్నారు. సోమవారం పలు పాఠశాలలను సందర్శించి "బడిబాట" కార్యక్రమాన్ని సమీక్షించారు. పర్యటనలో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పాత్ర, పరిసరాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం నిర్వహణ తదితర అంశాలపై దృష్టి పెట్టారు. ప్రాథమిక పాఠశాల మేళ్లకుంట తండా బడిబాట కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రాథమిక పాఠశాల పూలగూడెం వెస్ట్ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో, ఉపాధ్యాయులు బడిబాటలో మరింత యాక్టివ్‌గా పాల్గొనాలని సూచన. ప్రాథమిక పాఠశాల చలకుర్తిపాఠశాలలో పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరచాలని, విద్యార్థుల సంఖ్యను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. ప్రాథమిక పాఠశాల గర్నెకుంటలో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, ఏజెన్సీ మెనూ పాటించాలని, వారానికి కనీసం 3 గుడ్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భవిత సెంటర్లో రంగుల వాల్ పెయింటింగ్ జరుగుతున్న కారణంగా సందర్శించారు. పెద్దవూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యా ప్రమాణాలపై నిబద్ధతను వెల్లడించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే దిశగా, బడిబాటలో ఉపాధ్యాయుల చొరవతోనే విజయం సాధ్యమని స్పష్టంగా తెలియజేశారు.

## నందికొండ మున్సిపాలిటీలో పారిశుద్ధం మెరుగునకు అధికారులు చర్యలు తీసుకోవాలి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 16



మున్సిపాలిటీల్లో పారిశుద్ధం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టి వంద రోజుల ప్రణాళికను రూపొందించి అమలు చేస్తుంటే నందికొండ మున్సిపాలిటీలో మాత్రం అటువంటి చర్యలు శూన్యం, డ్రైనేజీల్లో పూడికతీత పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు వార్డులలో అధికారులు పర్యటించాలన్న నిబంధనలు ఏమాత్రం పాటించని మున్సిపాలిటీ అధికారులు, మున్సిపాలిటీలో తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న విషయం కాగితాలకే పరిమితం, ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం తొలగించడంతోపాటు పిచ్చి మొక్కలు తొలగించాలన్న నిబంధనలను గాలికి వదిలిన అధికారులు, వర్షాకాలం ప్రారంభమై సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్న చెత్త కుండీల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లటం మరచిన అధికారులు, చెత్త సేకరణ వాహనాలు సైతం రెండు రోజులకు ఒకసారి వార్డులలోకి వస్తున్న వైనం. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఎక్కడి చెత్త అక్కడే చందంగా మారింది, పారిశుధ్య కార్మికులు సైతం రోడ్ల వెంట ఎక్కడ చెత్తను అక్కడే తగలబెడుతున్నారు. పారిశుధ్య కార్మికులకు సైతం మూడు నెలలుగా జీతాలు రాకపోవడం, కౌన్సిలర్ల కాలపరిమితి ముగియటంతో అజమాయిషి చేసేవారు లేక వార్డులలో పట్టించుకునే నాధుడే లేడు, మున్సిపల్ అధికారులు ఏ రోజు వార్డులలోకి వచ్చి పర్యవేక్షించిన దాఖలాలు లేవని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వార్డులలో రోడ్ల వెంట ఉన్న చెత్తను రోజు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని, రోజు ఇంటి ముందుకు చెత్త సేకరణ బండి వచ్చే విధంగా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలకు కోరుతున్నారు.

## యువత స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

### మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి

**నల్గొండ టౌన్ జూన్ 16, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ పట్టణంలోని శివాజీ నగర్ లో పృధ్వీరాజ్ ఏర్పాటుచేసిన నూతన గిఫ్ట్ ట్రీని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకుంటే తాను ఉపాధి పొందుతూ పదిమందికి ఉపాధి కల్పించవచ్చుని అన్నారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సెట్విన్ తో పాటు పలు కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోని ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పీటీసి వంగూరి లక్ష్మయ్య, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప అశోక్ సుందర్, సూరెడ్డి సరస్వతి, ఎగ్గడి సుజాత, కత్తుల కోటి, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, చింతపల్లి గోపాల్ తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించిన రైతులు

డిండి, జూన్ 16, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతునేస్తం కార్యక్రమం సోమవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి లైవ్ ప్రోగ్రాం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1600 రైతు వేదికలలో ఆరు లక్షలకు మించిన రైతన్నలు రైతు మహిళలు రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తూ వ్యవసాయం దండగ కాదు పండుగ అనే ఉక్కు సంకల్పంతో ఉన్నటువంటి రైతులకు 70 లక్షల పదకొండు వేల 984 మంది రైతులకు రైతు భరోసా విడుదల చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శత్రు నాయక్, తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఏవో రెహనా, ఏఈఓలు విజయలక్ష్మి, పరమేశ్వరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న టీఎస్ ఆర్టీసీ కంట్రోలర్ పి.బి చారి

నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 16

హైద్రాబాద్ నుండి చిట్యాల బస్సు టి జి 29ట్ర0013 సూర్యాపేట డిపో బస్సులో చిట్యాలకు వస్తున్న ప్రయాణికులు వారి హ్యాండ్ బ్యాగును మర్చిపోయారు ప్రయాణికులు చిట్యాల కార్గో లో చెప్పడంతో కార్గో నిర్వాహకులు పొలిమేర దశరథ నార్కట్ పల్లిలో కంట్రోలరుగా విధులు నిర్వహిస్తున్న పి.బి చారి ఫోను చేయడం తో బ్యాగు వెతికి దగ్గర పెట్టుకొని కార్గో నిర్వహికులు దశరథకు ఫోన్ చేయడం తో దశరథ ఐ లవ్ యు ప్రయాణికురాలు మమత కు హ్యాండ్ బ్యాగు అప్పగించారు అనంతరం వారి బ్యాగులో ఉన్న సామాను చెక్ చేసుకున్న తరువాత అందులో 6000 రూపాయలు ఉండగా ఆ యొక్క పైసలు కూడా ఆ బ్యాగులో భద్రంగా ఉండే ప్రయాణికు రాలు కంట్రోలరుకు కృతజ్ఞతలు తెలిపారు ఆర్టీసీ అధికారి నిజాయితీని ప్రయాణికులు అందరూ నచ్చుకున్నారు

## మాజీ పీసీసీ అధ్యక్షులు హనుమంతరావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి



**శాలిగౌరారం ప్రభాతవార్త జూన్ 16** సోమవారం రోజు హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిసిసి అధ్యక్షులు!!మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు పుట్టిన రోజు సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించిన బైరవునిబండ గ్రామ మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి మరియు పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించిన అశోక్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు నోముల రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధభత్సమును నిలిపివేయాలి

ప్రభాతవార్త నకిరేకల్ జూన్16



ఎన్ ఆర్ భవనంలో ఈరోజు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మరియు మండల కార్యదర్శుల సమావేశము ఉదయం 10 గంటలకి కామ్రేడ్ కందాల ప్రమీల గారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల వీరారెడ్డి, హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆపరేషన్ కగార్ పేరుతో మోడీ ప్రభుత్వం గత 17 నెలల కాలం నుండి అత్యంత దుర్మార్గంగా మావోయిస్టులు, ఆదివాసీలపై యుద్ధం చేస్తూ 541 మంది పైగా హత్య గావించిందని తక్షణమే శాంతి చర్చలు జరపాలని ,యుద్ధ ప్రక్రియను నిలిపివేయాలని మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని, నరమేధాన్ని సృష్టిస్తుందని అన్నారు. విదేశీ, బహుళ జాతి, కార్పోరేట్ సంస్థలకు అటవీ సంపదను అప్ప చెప్పుటకు కుట్ర పన్నుతూ పన్నుతుంది ఇరాక్ ఇజ్రాయిల్ యుద్ధభతం వలన పచ్చిమాసియా భగ్గుమంటుంది ఇజ్రాయులకు మద్దతుగా బ్రిటన్ తన సేన లని మోహరించినది ఇరాక్ లోని తన సైనిక బేసులపై దాడులు చేస్తే ఇరాన్ మూల్యం చెల్లించుకోక తప్పదని అమెరికా అధ్యక్షుడు హెచ్చరిస్తున్నారు ఈ రెండు దేశాలు యుద్ధాన్ని ఆపనట్లయితే పచ్చిమాస్య ప్రాంతాలలో ఉన్న ఉన్నటువంటి చమురు క్షేత్రాలపైన ఇదేవిధంగా దాడులు కొనసాగితే అనేక పరిమాణాలతో ఆర్థిక వ్యవస్థ పై తీవ్ర ప్రభావము ఏర్పడను ముడి చమురు ధరలు మళ్లీ సెగలు కక్కు తాయి వెంటనే ఇరుదేశాలు యుద్ధాన్ని ఆపాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యుడు రాచకొండ వెంకట్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, అవిశెట్టి శంకరయ్య, పింజర్ల సైదులు, చిట్టా సరోజ, చింతపల్లి నకిరేకల్ టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, కేతేపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, మక్కా బుచ్చి రాములు, డెంకెల లింగయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సోమసముద్రం చెరువుని కాపాడండి

**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 16** గ్రీవెన్స్ డే సందర్భంగ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత రెండు వారాలుగా ఎల్లారెడ్డిగూడెంలో ప్రధాన సమస్యగా మారిన సోమసముద్రం చెరువు మట్టి త్రవ్వకాల విషయంలో, గ్రామ ప్రజలందరి అభిప్రాయాన్ని తీసుకొని, గ్రామంలోని అన్ని వర్గాలకు న్యాయం చేకూరి విధంగా, చర్యలు తీసుకోవాలని, ఎల్లారెడ్డి గూడ గ్రామ ప్రజల తరఫున ఈరోజు జిల్లా కలెక్టర్ ,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆఫీసని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి వాసుదేవ్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తోటకూర స్వామి, మహాసేన యూత్ సభ్యులు దండు శివకుమార్, ఎల్లారెడ్డి గూడ గ్రామ పౌరుడు రఘు బీఎస్పీ నాయకులు ఇందరికని లింగస్వామి, తదితర బహుజన నాయకులు పాల్గొన్నారు. చెరువు విషయంలో వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ గారికి విజ్ఞప్తి. జై భీమ్.



## మాదకద్రవ్యాల క్రయవిక్రయాలు తీవ్ర నేరం



**కోదాడ జూన్ 16, ప్రభాతవార్త:**

గంజాయి అమ్మకము, కొనుగోలు చేయడం తీవ్ర నేరమని, అందుకు కఠిన శిక్షలు ఉంటాయని, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం అనంతగిరి మండలం అనంతగిరి గ్రామ శివారులో చాకలి గట్టు వద్ద కనగాల సతీష్ , షేక్ సైదా బాబు , బడేటి వెంకటేష్ , చెవుల శ్రీకాంత్ లు గంజాయి తీసుకుంటుండగా సమాచారం అందుకున్న కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి ఆధ్వర్యంలో అనంతగిరి ఎస్సై సిబ్బందితో వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1.900 గ్రాముల గంజాయిని, మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు మిర్యాలగూడ పట్టణానికి చెందిన గంజాయి పాత నేరస్తుడైన భాను ప్రకాష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. భాను ప్రకాష్ అమ్మమ్మ స్వస్థలం అనంతగిరి మండలం అమీనాబాద్ కావడంతో నేరస్తులకు అతనితో పరిచయం ఏర్పడి గంజాయి విక్రయించడం, వినియోగించడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక నిఘ ఉన్నందున ప్రత్యేక తనిఖీల్లో గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను నిత్యం గమనించాలని, ముఖ్యంగా రాత్రి వేళలో బయటకు వెళితే ప్రత్యేకించి వారిని ప్రశ్నించాలని కోరారు. వారి స్నేహితులు, వారి అలవాట్లను ప్రతిరోజు గమనించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాటుపడినట్లైతే చట్టరీత్య కఠినమైన చర్యలు ఉంటాయని, తద్వారా యువత తమ భవిష్యత్తును కోల్పోకూడదని కోరారు. స్పెషల్ టాస్క్ లో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్, సిబ్బంది నరసింహ, శ్రీను, సతీష్, నిరంజన్ లను డిఎస్పి అభినందించారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం



**కోదాడ, జూన్ 16, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దొరకుంట, చిమిరియాల గ్రామాలలో ఆమె పర్యటించారు. మొదటగా దొరకుంట లో గ్రామ కాంగ్రెస్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ పాలకి అర్జున్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్జున్ గ్రామానికి, పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. నిరంతరం గ్రామ ప్రజల అభివృద్ధికి పాటుపడ్డ వ్యక్తి అర్జున్ అని, తప్పనిసరిగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం చిమిరియాల గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పంచాయతీ భవనాలను తొలగించి నూతన భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ఎక్కడ వెనకడుగు వేయడం లేదని, గ్రామాలలో నాయకులు అభివృద్ధి కోసం నిధులు అడిగిన వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ పూర్తిస్థాయిలో స్థానాలను కైవసం చేసుకుంటుందని, కార్యకర్తలు నాయకులు సంసిద్ధంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు వంగవీటి రామారావు, తాసిల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో రామచంద్రరావు, చిమిర్యాల పిఎసిఎస్ చైర్మన్ కొత్త రఘుపతి, మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, కొత్త గురవయ్య, పాలకి సురేష్, కొండాపూర్ణ, గద్దెల వెంకటేశ్వర్లు,హనుమంతరావు, గద్దె నరేందర్, మాజీ సర్పంచ్ కొండా శైలజ, ఎర్రమల బెంజిమెన్, శరబయ్య, ముంద్ర రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికకు వాటర్ ఫిల్టర్ బహుకరణ



**మునగాల జూన్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆకుపాముల రైతు వేదికకు రైతుల సౌకర్యార్థం వాటర్ కూలర్ ను గ్రామానికి చెందిన కేసాగాని వీరబాబు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సోమవారం ఆకుపాముల రైతు వేదిక కు అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ రైతుల దాహార్తి ని తీర్చడానికి వాటర్ కూలర్ బహుకరించడం అభినందనీయమన్నారు. కేసగాని వీరబాబు ఈ ప్రాంత రైతుగా వుంటూ హార్ట్ ఎటాక్‌తోచనిపోవడంబాధాకరమని అన్నారు.అతని కుటుంబానికి రైతు భీమా సకాలంలో అందించడంలో కృషి చేసిన వ్యవసాయ అధికారులను అభినందించారు.రైతులు వ్యవసాయ సలహాలు,సూచనలు తీసుకొని సేంద్రియ పద్ధతుల్లో మంచి లాభాలు గడించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఏడిఏ ఎల్లయ్య ,మండల ప్రత్యేక అధికారి శిరీష, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, మండల వ్యవసాయ అధికారి బి. రాజు, ఏఈఓ రేష్మ,ఆకుపాముల రైతులు కేసగాని వెంకటేశ్వర్లు,రమేష్ రాజు,వెంకటనారాయణ,కేసగాని వీరబాబు కుటుంబ సభ్యులు అమూల్య, కాశమ్మ,వీక్షి త్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో ముందంజలో వాసవి క్లబ్

**మ్మునగాల జూన్ 16 ప్రభాతవార్త**

సమాజ సేవలో వాసవి క్లబ్ సేవలు ముందంజ లో ఉంటుందని, ప్రకృతి వైపరీత్యాలు వరదలు, విపత్తుల సంభవించినప్పుడు దేశవ్యాప్తంగా వాసవి క్లబ్ అందిస్తున్న సేవలు వెలకట్టలేని దని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎరుకల రామకృష్ణ అన్నారు, మండల కేంద్రంలోని వాసవి క్లబ్ ని సందర్శించిన ఆయన స్థానిక సాయిబాబా మందిరానికి వాటర్ ట్యాంక్ బహుకరణ నలుగురు పేద విద్యార్థుల చదువు కొరకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినిత్యం సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న ఎంతోమందికి సహాయం చేస్తూ వాసవి క్లబ్ తన ప్రత్యేకతను దేశవ్యాప్తంగా నిలుపుకుందని అన్నారు. పేదలకు ఆపద ఉందంటే వాసవి క్లబ్ వారి ఆసరాగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వంగవీటి గురుమూర్తి, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, పివిడి ప్రసాద్, ఆర్ సి సంతోష్ , ప్రెసిడెంట్ అర్వపల్లి ప్రవీణ్, సెక్రటరీ కందిబండ సంతోష్, ట్రెజరర్ బ్రహ్మదేవర అఖిల్, ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాసరావు, పోతుగంటి.శ్రీనివాస్ రావు, అర్వపల్లి శంకర్, పోలిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

**చింతపల్లి,16జూన్,ప్రభాతవార్త:**

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని సోమవారం బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో విద్యుత్ ఏఈ మురళీకృష్ణకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రంతోపాటు వివిద గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలనివినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.సమస్యలు పరిష్కరించని యెడల ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,బిజెపి సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ,బిజెపి నల్లగొండజిల్లా కిసాన్‌మోర్చా కార్యదర్శి కుంభం శ్రీనివాస్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్,బొడ్డు మహేష్,కొణిదెల శ్రీను,నాళ్ల

## రైతు వేదికల లో రైతుల కోలాహాలం

### రైతు భరోసా విడుదల ప్రకటన పట్ల హర్షం



**నేరేడుచర్ల జూన్ 16 ప్రభాతవార్త**

రాష్ట్రంలోనికాంగ్రెస్ ప్రభుత్వం సాగు పెట్టుబడి కోసం ప్రారంభిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం తో పాటు ముఖ్యమంత్రి సందేశాన్ని మండలంలోని చిల్లేపల్లి దిర్శించర్ల కల్లూరు రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ ని రైతులుఅధికారులు ఆసక్తిగా తిలకించారు. రాష్ట్రంలో మొత్తం రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా సోమవారం మండలంలో మూడు రైతువేదికల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి సందేశాన్ని వీక్షి ంచి ఆసక్తిగా విన్నారు. ముఖ్యమంత్రి నేరుగా పలువురు రైతులతో మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు రుణమాఫీ, వరి పంటకు బోనస్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ఏకకాలంలోనే తొమ్మిది రోజులలోగా ఎకరాల వారీగా కాకుండా అందరికీ ఏకకాలంలో రైతు భరోసా మొత్తాలను ఎటువంటి పరిమితులు లేకుండా రైతుల ఖాతాల్లో ఈ రోజు నుండే జమ చేస్తామని చేసిన ప్రకటన పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆ రైతు వేదికలలో మండల తహసిల్దార్ సురగి సైదులు, ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జావేద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి.మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి. వ్యవసాయ విస్తరణ అధికారులు అన్వేష్, సంధ్య, నిర్మల. బిజెపి జిల్లా కమిటీ సభ్యుడు పత్తిపాటి విజయ్ కుమార్ . బాల్ రెడ్డిరైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



**మఠంపల్లి. జూన్ 16 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంతాపం తెలిపిన ఎమ్మెల్యేనడిగూడెం, జూన్ 16, ప్రభాతవార్త: మండలంలోని చెన్నకేశవపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాలడుగు ప్రసాద్ మృతి పట్ల కోదాడ ఎమ్మెల్యే నలమాదా పద్మావతి రెడ్డి సంతాపం తెలిపారు. సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. పార్టీ పటిష్టతకు ఎంతగానో కృషి చేశారన్నారు. వివిధ పదవులను నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ గోసుల రాజేష్, కాంగ్రెస్ నాయకులు పందిరి వెంకటరెడ్డి, బిక్షపతి, మల్లేష్ యాదవ్, రమేష్ ప్రసాద్, దున్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ వైద్యులుగా డాక్టర్ రమాదేవియాదవ్

<u>మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త</u>

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ పి.రమాదేవియాదవ్ రాష్ట్రస్థాయి ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నారు. హైద్రాబాద్‌లోని హోటళ్లలో సుమన్‌టీవి నిర్వహించిన డాక్టర్స్ అవార్డు కార్యక్రమంలో స్త్రీ గర్భకోశ వ్యాధి నిపుణులుగా, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించినందుకు సామాజిక సేవా దృక్పథంతో అమె అందించిన సేవలకు గుర్తింపుగా నిర్వాహకులుఅమెను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రముఖులు ఎంపి ఈటెల రాజేందర్, మాజీమంత్రిహరీష్‌రావు,




ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్‌ల సమక్షంలో డాక్టర్ మీర్ జవాద్‌జార్‌ఖాన్‌చేతుల మీదుగా అమెకు అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత డాక్టర్ రమాదేవియాదవ్ మాట్లాడుతూవైద్య రంగాన్ని వ్యాపార దృక్పధం కాకుండా సేవా భావంతో, సామాజిక సేవగా భావించిన తాను రోగుల వైద్య సేవలపట్ల అంకితభావంతో పనిచేస్తానని, ఈ అవార్డు తనకు బాధ్యతను పెంచిందన్నారు. వైద్యురాలిగా సేవలందిస్తూనే విద్యావంతులహక్కుల సాధనలో తమ వంతు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అమెకు రాష్ట్రస్థాయి అవార్డు రావడం పట్ల న్యాయవాది బట్టు వెంకన్నయాదవ్, ప్రముఖ సిద్దాంతి మామిడి సత్యనారాయణయాదవ్, జంగా లక్ష్మణ్‌యాదవ్, పాక రాజశేఖర్‌యాదవ్‌లతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

<u>మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త</u>

అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ప్రతి సేవను సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. మిర్యాలగూడ మండలం అలగడప సెక్టార్‌లో మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత అదేశానుసారం చిన్నారులందరూ చేరేలా రూపొందిన కార్యక్రమంలో ర్యాలీలు, అవగాహన నిర్వహించి 03 వయసున్న వారిని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేరేలా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వమెనూ



ప్రకారం చిన్నారులకు పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన అహారాన్ని అందించాలన్నారు. చిన్నారుల మేధో మానసిక వికాసం చెందే 05 సంవత్సరాల వయసులో వారిపై ఎలాంటి మానసికవత్తిడి పడకుండా అవసరమైన పౌష్టికాహారాన్ని అందించి అటపాటతో విద్యాబోధన చేసి మానసిక వికాసానికి తోడ్పడాలన్నారు. అనంతరం చిన్నారులకు అక్షర్యాభాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మౌలానాయక్, ఉపాధ్యాయులు నవీన్, మమత, మంగమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సైదాబి, అరుణ, మణెమ్మ, సునీత, అంగన్‌వాడీ సహాయకులు సరోజన, ప్రద్యుమ్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన కళాజాత

<u>మిర్యాలగూడ, జూన్ 16 ప్రభాతవార్త</u>

రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై సోమవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామంలోని కె ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పోలీసులు కళాజాత ప్రదర్శించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డి టి ఆర్ బి సిబ్బంది, జాగృతి పోలీస్ కళాబృందం సభ్యులు తమ ఆట, పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మైనర్లకు వాహనాలు అందజేయరాదని, తనిఖీలలో



పట్టుబడిన, ప్రమాదాలు కు గురైన తల్లిదండ్రులపై పోలీసులు కేసులు నమోదు చేస్తారన్నారు. ఈ విషయంపై ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని కోరారు. మాదకద్రవ్యాలు ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ వినియోగం బారిన పడకుండా పిల్లలను తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు నిరంతరం పర్యవేక్షి ంచాలని కోరారు. డ్రగ్స్ విక్రయాలు, రవాణాపై ఏమాత్రం సమాచారం ఉన్న పోలీసులకు అందజేయాలని కోరారు. ప్రమాద రహిత, డ్రగ్స్ రహిత జిల్లాగా నల్లగొండను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సైలు ఎం లక్ష్మయ్య, ఏ సైదులు, రూరల్ కానిస్టేబుల్ కుంచం సైదులు, మహేష్, హోంగార్డులు ప్రేమ్ సాగర్, జానీ, కళాజాత సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట



<u>వేములపల్లి, జూన్ 16ప్రభాత వా ర్త</u>

తిమ్మారెడ్డి గూడెం అంగన్వాడి కేంద్రంలో, అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ 3, 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రమునకు పంపించాలని 9 గంటల నుంచి 4 గంటల వరకు కేంద్రంలో ఉంచాలనే తల్లులకు తెలియజేసినారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పిస్తారని ఎల్కేజీ యూకేజీ తరగతులు చెబుతారని ఇంగ్లీషు తెలుగు నేర్పిస్తారని తల్లులకు తెలియజేసినారు, కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రమునకు మంచినిళ్ల బిందె, స్నాక్స్ బౌల్స్, వాటర్ బాటిల్స్, పలకలు, బలపాలు, స్కూల్ పిల్లలకు ప్రదానం చేసినారు. కార్యక్రమంలో తహసీల్దార్ హేమలత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ స్పందన ,అంగన్వాడీ సూపర్వైజర్ పరిమి, రజనీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ , టీచర్ బాలరాజు అంగన్వాడీ టీచర్స్ నిర్మల, శోభారాణి, డి శ్రీనివాస్ రెడ్డి ,పాల్వాయి శంకర్, తండు వెంకటేశ్వర్లు, తండు కోటేష్, వల్లపు దాసు వెంకన్న, లక్క నాగిరెడ్డి, చింతరెడ్డి మధు ,పాల్వాయి రమేష్ ,పుట్టల శ్రీకాంత్ చెవుల పెద వెంకన్న, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మహాగర్జన

<u>మాడుగులపల్లి, జూన్ 16ప్రభాత వార్త</u>

కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండరు పేరుతో నిరుద్యోగుల మోసం చేసిందని, ఇకనైనా ఉద్యోగ నోటిఫికేషన్ లను ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వివిధ శాఖలలో ఉన్న కాలిలను భర్తీ చేయాలనీ, లేని పక్షం లో నిరుద్యోగుల అగ్రహానికి అహుతి కావాల్సి వస్తుందని, ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్నప్పటికి ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా జాప్యం చేయడం సరైనది కాదని, జూన్ 20 తారీకున హైదరాబాద్ లో నిర్వహిస్తున్న, నిరుద్యోగ మహాగర్జనకు మండలంలోని నిరుద్యోగ మిత్రులందరూ తరలిరావాలని బీజేపీ మండల యువ నాయకుడు దారమళ్ళ నాగరాజు పిలుపునిచ్చారు.

## కబ్జా కి యత్నిస్తున్నాడని బ్యాంకు ఉద్యోగి ఫిర్యాదు

<u>మిర్యాలగూడ. జూన్ 16 ప్రభాతవార్త</u>




దళితుల భూమిని కాజేసేందుకు ఓ బ్యాంకు ఉద్యోగి యత్నిస్తున్నాడని ఆరోపిస్తూ సోమవారం అడవిదేవులపల్లి మండలం మెల్కచర్ల గ్రామానికి చెందిన దళితులు సోమవారం సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2012లో దామరచర్ల తహసిల్దార్గా పనిచేసిన ఓ అధికారి సహాయం తో రెవెన్యూ రికార్డులో బొల్లంపల్లి గురువయ్య పేరు కొట్టేసి పాతులోతు సుజాత భర్త రాం కోటి పేరు నమోదు చేసినట్లు ఆరోపించారు. తక్షణమే ఉన్నతధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమం లో దైద రమణ, బుచ్చమ్మ, మల్లేశ్వరి, నాగేశ్వరరావు లున్నారు.




## సైబర్ నేరాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి
## షీటీమ్ ఎఎస్ఐ తబితా



<u>మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త</u>

రైతులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మిర్యాలగూడ షీటీమ్ ఎఎస్ఐ తబితా అన్నారు. సోమవారం స్థానికమండల పరిషత్ కార్యాలయ అవరణంలోని రైతువేదిక వద్ద రైతులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ కొంతమంది ఫోన్లు చేసిరైతు భరోసా, రుణమాఫి జరిగిందా జరగలేదా అంటూ బ్యాంక్ ఖాతా నెంబర్లు అడిగితే ఇవ్వవద్దన్నారు. బ్యాంకు నెంబర్లు ఇవ్వడంతోనష్టపోయే అవకాశం ఉందని, ఖాతాలో డబ్బు జమ కాకుంటే నేరుగా వ్యవసాయశాఖాధికారినీ నేరుగా కలిసి మాట్లాడాలన్నారు. రైతులను మోసగించే వారు ఉన్నారని, పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జానపాటి శ్రీనివాస్‌యాదవ్, వస్కుల మట్టయ్య, శ్రీనివాస్, హోంగార్డు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుబాటులో మెడికల్ కిట్లు - అర్బన్ సిడిపిఓ అర్.మమత

<u>మిర్యాలగూనడ, మే 16 ప్రభాతవార్త</u>



మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని 211 అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖమంజూరు చేసిందని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత తెలిపారు. సోమవారం స్థానికంగా అమె మాట్లాడుతూ మెడికల్ కిట్‌లో 16 రకాల వ్యాధులకు ముందులున్నాయని, అంగన్‌వాడి కేంద్రం పిల్లలకు కాకుండా అంగన్‌వాడీ పరిధిలోని పెద్దల కోసం కిట్‌లోని మందులు వాడవచ్చునన్నారు. అంగన్‌వాడీ సెక్టార్ సమావేశాల్లో అంగన్‌వాడీ టీచర్లకు మందులు ఎలా వాడాల్లో తెలుపుతామన్నారు. త్వరలో మండలం, పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కో-అర్డినేటర్ కవితలున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



<u>మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త</u>

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మాజీ వార్డు కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి అన్నారు. సోమ వారం మిర్యాలగూడ పట్టణం ఉమ్మడి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బాలబాలికలకు నోట్‌బుక్స్ అందజేశారు. అనంతరం అమె మాట్లాడుతూ పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్, టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుల నియామకం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 16 (ప్రభాతవార్త)
జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్య ్యంలో పలువురు బాధ్యులను సోమవారం నియమించి వారికి నియామకపత్రాలు ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళి పాళ శ్రీనివాస్‌నాయుడు హుజూర్‌నగర్‌లోని బిసిభవన్‌లో అందజేశారు. హుజూర్‌నగర్ మండలంలోని లక్కవరం గ్రామఅధ్యక్షుడిగా ఒరుగంటి మధు, 3వ వార్డుయూ త్ అధ్యక్షుడిగా గంజి శివ, ప్రధాన కార్యదర్శిగా కొట్టు శేఖర్, 10వ వార్డు యూత్ అధ్యక్షునిగా చిలకరాజు సైదులును నియమిస్తూ నియామకపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ధూళిపాళ శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా ప్రాతిపదికన బిసిలకు రిజర్వేషన్లు, సీట్లు కేటాయించా లని డిమాండ్ చేశారు. కొత్తగా నియమించబడిన నాయకులు తమ పరిధిలో బిసిలను ఐక్యం చేసి హక్కు ్ల సాధన కోసం జరిగే పోరాటంలో భాగస్వామ్య ం కావా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం



అంజియాదవ్, మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, చీకూరి లీలావతి, చేపూరి నర్సింహాచారి, కోలపాటి వెంకటేశ్వర్లు, కొత్తూరు బ్రహ్మచారి, వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్, వేముల అఖిల్, ఎస్‌కె. హనీఫ్, రావినూతల ఇందిరమ్మ, కర్నె కృష్ణ, మేకల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ్ సహకారంతో నెరవేరిన గ్రామస్తుల చిరకాల కోరిక





హుజూర్‌నగర్ రూరల్, జూన్ 15, (ప్రభాతవార్త):
మండలంలో ఎన్నో ఏళ్లుగా అపరిష్క ృతంగా ఉన్న సమస్యలను ఉత్తమ్ సహకారంతో పరిష్కరిస్తున్నట్లు ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. బూరుగడ్డ నుండి హుజూర్‌నగర్ వరకు జరుగుతున్న రోడ్డు పనులను రైతులతో కలిసిఆదివారం పరిశీలించారు. రోడ్డుకు వరద ప్రభావం ఉండే చోట గూనలు వేయాలని కాంట్రాక్టర్ తో సూచించినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 లో ఎంపీటీసీగానిధులతో కొంత మేర పనులు చేపట్టామని అప్పటి నుండి ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణాన్ని ఎవరు పట్టించుకోలేదన్నారు. ఇటీవల ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ ను తనతోపాటు అరుణ్ కుమార్ దేశముఖ్ , ఈడుపుగంటి సుబ్బారావు, గూడెపు శ్రీను లు కలిసి సమస్య ను వివరించడంతో కోటి రూపాయల నిధులు మంజూరు చేశారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో నాయకులు, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ మేకపోతుల వెంకయ్య గౌడ్, మాచవరం గ్రామకాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం నాగయ్య, చిమట సైదులుయాదవ్, నరేంద్రబాబు, డైరెక్టర్ గువ్వల ఆంజనేయులు ముదిరాజ్, బత్తిని వీరబాబు, మీగడ కోటయ్య, తోట వీరబాబు, మట్టపల్లి జక్కుల కిరణ్, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు శ్రద్ధ చూపాలి

మేళ్లచెరువు జూన్ 16 (ప్రభాతవార్త)
మండలంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ లీపు దినోత్సవం కార్యక్రమాల ల్లో మండల విద్యా ధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను భారీగా పెంచేందుకు ప్రధానోపాధ్యా యు లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపా లని



కోరారు. మండలంలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వి ద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ఉచితంగా మధ్యాహ్న భోజ నం పోషకాహారములతో అందిసు ్తన్నామని, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోటు పుస్త కాలు, యూనిఫాం, ఏకరూప దుస్తులు ఇస్తున్నా మని, ఇంకా అనేక సౌకర్యాలు కల్పిస్తు న్నామని ఉపాధ్యాయులు గ్రామాల్లో వివ రించి చెప్పాలని, విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలని కోరారు. నేడు పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు, ఏకరూ ప దుస్తులను అందించారు. ఈ కార్యక్ర మాల్లో అన్నిపాఠశాలల

## చిల్లేపల్లి వద్ద రాస్తారోకోతో స్తంభించిన ట్రాఫిక్

**అలగడప టోల్ గేట్ వద్ద స్థానికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి**



నేరేడుచర్ల జూన్16 (ప్రభాతవార్త)
జడ్చర్లభద్రాచలం జాతీయ రహదారి పై అలగడప వద్ద ఏర్పాటుచేసిన టోల్ గేట్ వద్ద 20 కిలోమీటర్ల పరిధిలోని వాహన యజమానులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని చిల్లేపల్లి వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు, నేరేడుచర్ల మున్సిపాలిటీ. మండల ప్రజలు ప్రతినిత్యం వైద్య చికిత్స లకు ఇతర పనుల కోసం మిర్యాలగూడ కు వెళ్లాల్సి వస్తుందని అలగడప టోల్ గేట్ ఐదు కిలోమీటర్ల దూరం కూడా లేనందునటోల్ యాజమాన్యం సానుకూల ధోరణితో ఆలోచించి ప్రయాణికులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవాలని రాస్తారోకో లో పాల్గొన్న నాయకులు డిమాండ్ చేశారు. మిర్యాలగూడ కోదాడ రహదారిపై భారీగా వాహనాలు నిలిచి ట్రాఫిక్ స్తంభించడంతో నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ తన సిబ్బందితో రాస్తారోకో వద్దకు చేరుకుని నాయకులను బలవంతంగా లేపి చెదరగొట్టారు, ఈ రాస్తారోకోలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనంజయ నాయుడు, టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోల్ నవీన్ చిలకరాజు శ్రీను ఏ లక్ష్మి ్మ జీలకర్ర రామస్వామి కొమరాజు వెంకట్ అరుణ్ కుమార్ వడ్లమూడి ఉపేందర్ ఎడవల్లి నర్సిరెడ్డి, పొరెడ్డి బుచ్చిరెడ్డి, పరిక భరత్ పి వివేక్ సంతోష్ చందమళ్ళ నవీన్ కుమార్ హుస్సేన్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు


హుజూర్ నగర్ టౌన్, జూన్ 16, (ప్రభాత వార్త)



శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డిని సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె జన్మదిన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీ రు మల్లికార్జు న రావు, నాయకులు కోడి ఉపేందర్ యాదవ్ లు కలిసి నోటు పుస్తకాలు అందజేసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోదాడ ప్రాంతాన్ని అభి వృద్ధి పథంలో ముందు కు తీసుకెళు తున్న పద్మావ తి రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత మైన పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లుగా వారు తెలిపారు

## 100 రోజుల ప్రణాళికలో మంచినీటి ట్యాంకుల పరిశుభ్రత

నేరేడుచర్ల జూన్ 16 (ప్రభాతవార్త)



100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 15వ రోజుసోమవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి కనకదుర్గమ్మ గుడి వద్ద మండల పరిషత్ కార్యాలయంవద్ద గల వాటర్ ట్యాంకుల నుపరిశుభ్రం చేశారు, 4వ వార్డులో తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం. డెంగ్యూ. మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు , మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేశారు , నిరుపేద మహిళలను గుర్తించి సమ భావనసంఘాలు. విధి వ్యాపారుల కు సిఐజిగ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి వున్న నాగిని , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది. ఆశా వర్కర్లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన స సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ కగార్‌ను కేంద్రం వెంటనే నిలిపివేయాలి : సిపిఐ

హుజూర్ నగర్ టౌన్, జూన్ 16, (ప్రభాతవార్త) :
కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఈనెల 17వ తేదీన ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కోరుతూ హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నా గోడపత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ అడవులలో మారణకాండ కొనసాగిస్తుందని ఆయన ఆరోపించారు. మావోయిస్టులతో వెంటనే శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కగార్ నిర్వహించే అటవీ ప్రాంతం లో ఉన్న ఖనిజ సంపద ను కార్పొరేట్లకు అప్పగించే ప్రయ త్నం చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా హక్కుల వ్యతిరేక విధానాలు అవలంబి స్తుందని ఆయన ఆరోపించారు. అనేక కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఆయన అన్నారు. 17 న జరిగే మహా ధర్నాలో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయ కులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఎల్లావుల రాములు పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రమేష్, సోమ గాని కృష్ణ మామిడి వెంకయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు జూన్ 16 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీఇష్టకామేశ్వ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసి యున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చ నలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణం నిలుపుదల చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 16 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని 15వ వార్డులోగల తిలక్‌నగర్ కాలనీలో నిర్మిస్తున్న ప్రైవేట్ సెల్ కంపెనీ టవర్ ఏర్పాటును నిలుపుదల చేయాలని పలువురునాయకులు సోమవారం గ్రీవెన్స్ ్డే సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు కోలపూడి దయాకర్, దగ్గుపాటి బాబూరావు, అల్వాల నరేష్‌లు మాట్లాడుతూ మున్సిపాల్టీ పరిధిలో పేద ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలు నివసించే తిల క్ నగర్ కాలనీలో జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మించడం వల్ల వచ్చే రేడియేషన్‌తో చర్మ, క్యాన్సర్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సెల్ టవర్ కోసం ఏర్పాటు చేసే గది నుంచి రాత్రివేళ శబ్ద కాలుష్యం ఉంటుందని, దీనివల్ల చుట్టుపక్కల ప్రజలకు నిద్రలేమి సమస్యలు వస్తాయని, చిన్న పిల్లలకు వినికిడి సమస్య ఏర్పడుతుందని, సెల్ టవర్‌ను అడ్డుకొని పర్యావరణం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.

# దేశ ఆర్థిక రంగాన్ని మెరుగుపరచడానికి ఎన్నో సంస్కరణలు

*తుర్కపల్లి, జూన్ 16 ప్రభాతవార్త*

దేశ ఆర్థిక రంగాన్ని మెరుగుపరచడానికి బిజెపి ప్రభుత్వం ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసిందని జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో రచ్చబండ కార్యక్రమాన్ని మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చిలుకూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు౹ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదకొండు సంవత్సరాల పాలన కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండాలని, జెన్ధన్



యోజన పథకం ద్వారా జీరో అకౌంట్ ఇప్పియడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేందర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, మాజీ మండలాధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీ నారాయణ గౌడ్, కందుకూరి చలమయ్య, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, బీనారం కనకయ్య, ఆకుల భాస్కర్, ఆకుల శీను, మోత్కుపల్లి బిక్షపతి ,మేకల పాండు యాదవ్, రాము నాయక్, రేణిగుంట భాస్కర్, కందుకూరి వేణు, దుడుక బాబు పాల్గొన్నారు

# పదేళ్లు ఆగం చేసి, ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

*తుర్కపల్లి, జూన్ 16 ప్రభాతవార్త*

ప్తదేండ్లు ఆలేరు ను ఆగం చేసి, ఇప్పుడు మళ్ళీ అభివృద్ధిని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి లు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్లు పాలించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి దంపతులు పూర్తిగా ఆలేరు నియోజకవర్గ సంక్షేమ అభివృద్ధిని విస్మరించారని ,అందుకే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు వారిని తిరస్కరించాలని అన్నారు. కేవలం ఏడాదిన్నర కాలంలోనే వివిధ అభివృద్ధి పనుల కోసం



కాంగ్రెస్ ప్రభుత్వము నుండి 1500 కోట్ల నిధులు మంజూరు చేయించడం, ఇటీవల తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ కావడం విప్ బీర్ల ఐలయ్యకు మరింత ఆదరణ పెరగడంతో గొంగిడి దంపతులకు నిద్ర పట్టడం లేదని అన్నారు. అందుకే ఉద్దేశపూర్వకంగా ఆలేరు సమగ్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగానే కొత్త నాటకాలను తీశారని, ప్రభుత్వ విప్ ఐలయ్య కృషితోనే మెడికల్ కాలేజ్ మంజూర అయిందని, ఆ భవన నిర్మాణానికి సంబంధించి యాదగిరిగుట్ట పట్టణానికి సమీపంలోనే భూమి కేటాయింపులు జరిగాయని, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల స్టంట్ లో భాగంగా బీఆర్ఎస్ అనేక జీవోలు విడుదల చేసిన విషయం తెలిసిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు ఎలుగల వెంకటేశం, దేవరుప్పల ఐలయ్య, రాజారాం నాయక్, సోన్నాయిల రఘు ,మల్లేశం ,వినోద్ నాయక్, రమేష్, శ్రీనివాస్, కనకరాజు, తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు

# ఆలేరును ఆగం చేసి అభివృద్ధి మంత్రం జపించడం సిగ్గుచేటు : కాంగ్రెస్

*రాజాపేట, జూన్ 16 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పాలనలో పదేండ్లు ఆలేరును ఆగం చేసి, ఇప్పుడు మళ్లీ అభివృద్ధి జపం చేస్తూ, అడ్డుకోవడం సిగ్గుచేటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ . ప్రాంతాల, కులాల వారీగా రెచ్చగొట్టడం సిగ్గుచేటనితుర్కపల్లి సీఎం బహిరంగ సభ సక్సెస్ తో బీఆర్ఎస్ లో మొదలైన నైరాశ్యంతో బీసీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై కుటిల రాజకీయం చేస్తున్నారన్నారు. పదేండ్లు పరిపాలించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు పూర్తిగా ఆలేరు నియోజకవర్గ సంక్షేమం, అభివృద్ధిని విస్మరించారని, అందుకే



ఇటీవల ఎన్నికల్లో ప్రజలు ఛీత్కరించుకున్నారన్నారు. కేవలం ఏడాదిన్నర కాలంలోనే వివిధ అభివృద్ధి పనులు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నుండి రూ.1500 కోట్ల నిధులు మంజూరు చేయించడం, ఇటీవలి తుర్కపల్లి (తిమ్మలాపురం) సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరైన బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ కావడం, విప్ బీర్ల అయిలయ్యకు మరింత ఆదరణ పెరగడంతో గొంగిడి దంపతులకు నిద్ర పట్టడం లేదని, అందుకే ఉద్దేశ్య పూర్వకంగానే ఆలేరు సమగ్రాభివృద్ధిని టిఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు, మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాడోత్ విటల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి, రేగు సిద్దులు, గౌర భిక్కులు, పాండవుల బసవరాజు గౌడ్, నమిల అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు అనుబంధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

*ఆలేరు జూన్ 16 ప్రభాతవా ర్త*

రైతులను రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్ యమని, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ బంద్రు శోభారాణి అన్నారు. సోమవారంఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమం 1031 రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖముకి కార్యక్రమం కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో 2 లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనిని అన్నారు. రైతులకు సన్న ధాన్యానికి కు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని, 18 నెలలో రైతు రుణపఫీ, రైతు భరోసా, రైతులకు బోనస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పనిచేస్తుందని కొనియాడారు. రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం, వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి ఆంజనేయులు, ఉద్యాన శాఖ అధికారి స్రవంతి, ఏఈవో శివకుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతె మైసయ్య, సింగల్ విండో డైరెక్టర్ ఆరె మల్లేశం, తుంగ కుమార్, మామిడాల నరసింహులు, నంద మహేందర్, అరె రాములు, విజేందర్ రెడ్డి, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతపండు చోరీ ఘటనపై హై లెవెల్ కమిటీతో విచారణ షురు

*యాదగిరిగుట్ట జూన్ 16 ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాద్రాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో గత నెల 28వ తారీఖున స్వామి ప్రసాద తయారీ కేంద్రంలో జరిగిన చింతపండు చోరీ సంఘటనపై దేవాదాయ శాఖ కమిషనర్ యాదాద్రి ఆలయ ఈవో వెంకట్రావు ౹తిళీ. ఫైవ్ మాన్ కమిటీతో విచారణ ప్రారంభించారు

ఫైమాన్ కమిటీ నివేదిక అనంతరం. సమగ్ర విచారణ కోరుతూ దేవాదాయశాఖ ఐదుగురు అధికారులతో హై లెవెల్ కమిటీ విచారణకు ఆదేశించిన దేవాదాయ శాఖ ఈ సందర్భంగా సోమవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో హై లెవెల్ కమిటీ సభ్యులతో విచారణ ప్రారంభించిన అధికారులు. ఫైవ్ మెన్ కమిటీ ఇచ్చిన రిపోర్టు ని ఈ కమిటీ స్టడీ చేయనుంది. విచారణ అనంతరం నివేదికను దేవాదాయ శాఖకు అందించనున్నారు. విచారణలో అసలు నిందితులను గుర్తించి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు భక్తులు కోరుతున్నారు

## యాదగిరి గుట్ట వార్త



# రోడ్డు టాక్సీ లేని వాహనాలకు జరిమానా

*తుర్కపల్లి ,జూన్ 16 ప్రభాత వార్త*



ర్తోడ్డు టాక్సీ చెల్లించని వాహనాలకు జరిమానా విధించినట్లు అసిస్టెంట్ ఎం వి ఐ శ్రీకాంత్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పలు వాహనాలను తనిఖీ చేసి రోడ్డు టాక్స్ లేని వాహనాలపై జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓవర్ లోడ్ వాహనాలపై చర్యలు తీసుకుంటామని, స్కూల్ బస్సులు ఫిట్నెస్ చేయించుకోవాలని లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఏ పోలీసులు పాల్గొన్నారు

# మృత్యురాలి కుటుంబానికి కాదారి గౌడ్ సాయం



*రాజపేట జూన్ 16 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని రామ్ గళ్ళ కవిత మృతిచెందగా వితరణశీలి కాంగ్రెస్ నాయకులు స్వాతి చికెన్ సెంటర్ నమ్మిల కేదారి గౌడ్ కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఐరెని నవీన్, రామ్ గళ్ళ శ్రీనివాస్, పెద్దోళ్ల ప్రభాకర్, నమిల రమేష్, చింటూ, అవినాష్ మధు, కోయ మధు, కోయ వెంకటేష్, కోయ హరినాథ్, సిరిపంగ కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరే రామ నామ భజన

*రాజాపేట, జూన్ 16 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని సకల దేవతా నిలయమైన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి హరే రామ నామ జప యజ్ఞ భజన కార్యక్రమం జరిగింది. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో శతకోటి హరే రామ నామ జప యజ్ఞ కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. హరే రామ నామ జపంతో ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతూ నెలవుగా మారింది. నంగునూరు రాజు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం ఆలయ అర్చకులు మఠంల రామేశ్వర్ దాస్ మహంత్, బిర్రు శ్రీను, ఆడెపు శేఖర్, ఉప్పల రమేష్ తదితరులున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.....

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .....

**సూర్యాపేట జూన్ 16 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదే శించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మూడు రోజులలో పరిష్కారం చూపాలని,



తదుపరి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 102 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి . రాంబాబు, డి ఆర్ డి ఓ వివి అప్పారావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్ లో నాలుగో తరగతి ప్రవేశం కొరకు మండల స్థాయిలో ఎంపికలు..

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...



**సూర్యాపేట జూన్ 16 ప్రభాతవార్త:** తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ అకింపేట, ఆదిలాబాద్, కరీంనగర్ నందు నాలుగో తరగతిలో ప్రవేశం కొరకు మండల స్థాయిలో ఎంపికలు నిర్వహించబడతాయని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి గోడ పత్రికను ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ ఆధ్వర్యంలో నడిచే క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది ,నాలుగో తరగతిలో ప్రవేశం కొరకు మండల స్థాయిలో 16 06 2025 నుండి 1906 2025 వరకు ఎంపిక నిర్వహించ బడతాయని, కావున ఆసక్తిగల బాలబాలికలు సంబంధిత మండల విద్యాధికారి విద్యార్థి గారికి సంప్రదించాల్సిందిగా తెలపైనది. తెలంగాణలో మొదటిసారిగా రాష్ట్రంలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ www.tgsats.in వెబ్సైట్ ద్వారా పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా స్థాయిలో 25062025 నా ప్రభుత్వ జూనియర్ కళాశాల సూర్యాపేట నందు ఎంపిక కార్యక్రమం నిర్వహించబడును. జిల్లా స్థాయిలో హాజరైన బాల బాలికలకు 9 మోటార్ క్వాలిటీ టెస్టులు నిర్వహించబడుతుంది, ఇందులో ప్రతిభ కనబరిచిన 20 బాలురు 20 బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికకు పంపబడును, నాలుగో తరగతి విద్యార్థులు 8 నుండి 9 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలి, పిల్లలు వారి వెంట స్టడీ సర్టిఫికెట్ జనన ధ్రువీకరణ పత్రం ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం వెంట తెచ్చుకోవాలి కావున అర్హత , ఆసక్తిగల బాలబాలికలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ తెజస్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఎ ఒ శ్రీధర్ రెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ శ్రీనివాస్ నాయక్, డిఆర్డిఓ వివి అప్పారావు, డి టి డి ఓ శంకర్, నర్సింహారావు, డీఈవో ఆశోక్, అధికారులు, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# పాఠశాలలోని హరితహారం చెట్లు నరికివేత..

చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్..

**నూతనకల్..జూన్ 16 ప్రభాతవార్త..**హరితహారం కార్యక్రమంలో భాగంగా గతంలో బక్క హేమ్లాతండా ప్రాథమిక పాఠశాలలో నాటిన మొక్కలు నేడు తిరిగి పెద్ద వృక్షాలయ్యాయి. విద్యార్థులకు చల్లని నీడనిస్తూ ఆహ్లాదాన్ని పంచుతున్న చెట్లను అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తమ స్వలాభం కోసం కూలగొట్టి వాటిని బొగ్గు బట్టీల వారికి అమ్ముకున్న సంఘటన సోమవారం తండాలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాఠశాల ఆవరణలోని రెండు పెద్ద చెట్లను గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా వాటిని కూలగొట్టారు. అనంతరం ఆ రెండు చెట్లను బొగ్గుబట్టీల వ్యాపారులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారని తెలిపారు. దీంతో స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు తహసిల్దార్, ఎంపీడీవో, మండల విద్యాధికారితో పాటు ఫారెస్ట్ అధికారులకు



ఫిర్యాదు చేసినట్లు, చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరినట్లు వారు తెలిపారు. ..ప్రధానోపాధ్యాయుడు ఇంద్రారెడ్డి ని వివరణ....పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇంద్రసేనారెడ్డిని వివరణ కోరగా అదే తండాకు చెందిన కొంతమంది వ్యక్తులు ఆ పాఠశాల స్థలమును 40 సంవత్సరాల క్రితం విరాళంగా అందించినట్లు తెలిపారని,ఆ చెట్లు మా సొంతమని వారు కొట్టేశారని తెలిపారు.ఆ చెట్లు కొట్టిన విషయం నాకు తెలియదని వారు తెలిపారు.

# ఎల్ ఎస్ బేకరీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి...

బాధితురాలు భర్త వజ్రపు నరసింహా...

**సూర్యాపేట టౌన్, జూన్ 16, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని డిమార్ట్ పక్కన ఎల్ ఎస్ బేకరీలో ఆదివారం సాయంత్రం తమ కూతురు జన్మదినం సందర్భంగా భార్యతో కలిసి ఎల్ఎస్ బేకరీలో కేక్ కొనుగోలు చేశానని కేక్ కట్ చేసి కేక్ తిన్న అనంతరం వాంతులు విరోచనాలు అయ్యాయని అస్వస్థకు గురి కావడంతో వెంటనే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి తరలించానని ఈ విషయాన్ని ఎల్ ఎస్ బేకరీ నిర్వాకుల దృష్టికి తీసుకెళ్లగా ఎలాంటి స్పందనలేదని ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్ పోలీస్, అధికారులు స్పందించి బాధ్యులైన బేకరీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రం సీతారాంపురానికి చెందిన బాధితురాలు భర్త వజ్రపు నరసింహా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ భార్య గర్భవతి కావడంతో ప్రసవం అనంతరం పుట్టబోయే బిడ్డకు, తల్లికి గాని ఏదైనా హాని జరిగితే బేకరీ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పట్టణంలోని బేకరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని పరిశుభ్రమైన ఆహార పదార్థాలు విక్రయించేల చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు.



## సూర్యాపేట వార్త



# పిల్లల విద్యకు మొదటి అడుగు అంగన్వాడి

*తుంగతుర్తి . జూన్ 16. ప్రభాతవార్త*



పిల్లల విద్యకు మొదటి మెట్టు అంగన్వాడి అని సిడిపిఓ శ్రీజ అన్నారు సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ ఒడి అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన ప్రతి ప్రతి ఒక్కరిని అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని అన్నారు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని అన్నారు ఆడుతూ పాడుతూ చదువు నేర్చుకుంటారని అన్నారు ప్రతి తల్లిదండ్రులు మూడు సంవత్సరాలు నిండిన తమ పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఖైరున్నిసా ,అనురాధ ,పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్, అంగన్వాడి టీచర్లు కలమ్మ, మంగమ్మ ,మాధవి ,ఉమా ,భాగ్యలక్ష్మి ు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో రేగటి .రవి గౌడ్.

*తుంగతుర్తి. జూన్ 16. ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి రేసులో రేగటి రవి ఉంటున్నాడు.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం బండ రామారం గ్రామానికి చెందిన రేగటి రవి గౌడ్ కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్త నుండి అంచలంచెలుగా ఎదుగుతూ.. ఎంపీటీసీగా పని చేశాడు.నేనున్నానని, ప్రతి ఒక్కరికి, తనకు తోచిన విధంగా సహాయ సహకారం అందిస్తూ గ్రామంలో తన సొంత నిధులతో డ్రైనేజీ తో పాటు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవులకు దగ్గరగా ఉంటూ నిబద్ధత కలిగిన వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి తన లక్ష్యంగా నడుస్తూ.. తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రేసులో ఉండి ...దరఖాస్తు చేసి.. మండలంలోఅత్యధిక గౌడ సంఘ ఓట్లు కలిగిన.. బీసీ నాయకుడిగా రేగటి. రవి గౌడ్ .గతంలో జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో చురుకైన పాత్ర పోషించి వారి గెలుపే లక్ష్యంగా పని చేసిన వ్యక్తిగా, గుర్తింపు పొందారు. గతంలో ఎంపీటీసీగా రాణించి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు అండదండగా ఉంటూ, గ్రామ, మండల పలు అభివృద్ధి పనులకు నాంది పలికినట్లు తెలిపారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ, మండలా అధ్యక్ష రేసులో పలువురు నాయకులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, మంచి వ్యక్తిత్వం, పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన వ్యక్తి రేగటి రవి గౌడ్

# దాతల సేవలు అభినందనీయం

త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల పటిష్టతలో భాగంగా దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని మాటూర్ ప్రాథమికో న్నత పాఠశాల కు గ్రామానికి చెందిన ధనావత్ మహేందర్ నాయక్ రూ 16,000/ ల వాటర్ ఫిల్టర్ ను బహూకరించారు. వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శుద్ధమైన జలా లు అందించటం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్ట వచ్చన్నారు. అదేవిధంగా ప్రభుత్వ విద్య పేదలకు చేరువ చేసే దిశలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహిస్తూనే విద్యార్థుల వ్యక్తిగత, మానసిక వికాసానికి దోహదపడేలా కృత్యాధార బోధనతోపాటు సామాజిక సేవలు ప్రజలతో అంకితభావంతో బోధన సామర్థ్యాలను పెంపొందించుకుంటూ ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం కలిగేలా ఆచార్య జయశంకర్ బడిబాట



కార్యక్రమంలో భాగస్వాములు కావడం హర్షనీయమన్నారు. అందులో భాగంగానే ఫ్రీ స్కూల్ పిల్లలతో పాటు, అన్ని తరగతులలో విద్యార్థులకు ఉచిత పాఠ్య నోట్ పుస్తకాలతో పాటు, ఏకరూప దుస్తుల పంపిణీ వారి నమోదును పెంచడం, జీరో నమోదు పాఠశాలలను గుర్తించి ప్రజా భాగస్వామ్యంతో వాటిని పునః ప్రారంభించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకమై వారికి ఇచ్చిన హామీ మేరకు ప్రణాళిక బద్ధంగా చిత్తశుద్ధితో విద్యాబోధన చేస్తున్నరన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలల్లో నూతన నమోదులు గణనీయంగా పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసు, బాబు కిరణ్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

తెలంగాణ వ్యవసాయశాఖ, ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త సహకారంతో రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమాల్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ గాజుల ప్రమీల అన్నారు. సోమవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగ ప్రాధమ్యాలను వివరిస్తూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, రుణమాఫీ, వారికి అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు భూసార



పరీక్షలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణకు సేంద్రియ వ్యవసాయ సాగును ప్రోత్సహించేందుకు సమగ్ర సాగు విధానాలను తెలియజేయడంతో పాటు సమ్మిళిత వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారుల సలహాల మేరకు సాగు చేయాలన్నారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పంట మార్పిడితో నూతన వ్యవసాయ పద్ధతులు పాటించి ఎద చల్లడం, డ్రమ్ సీ డర్ విధానంతో కూలీల కొరతను అధిగమించి సాగు పెట్టుబడును తగ్గించుకోవడం, వ్యవసాయంతో పాటు వ్యవసాయ నుబంధ రంగాలను ప్రోత్సహించాలన్నారు. సోమవారం రాష్ట్రంలో 10 31 రైతు నేస్తం కేంద్రాలలో భాగంగా పెద్దదేవులపల్లి, దుగ్గేపల్లి రైతు వేదికల్లో కూడా రైతు నేస్తం అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో పార్వతీ చౌహాన్,ఏ ఈ ఓ లు ఎల్. స్వాతి, సమీర్ పాషా, నాగరాజు, షమీ తదితరులున్నారు.

# అంగన్వాడీల్లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

చిట్యాల రూరల్, జూన్ 16, ప్రభాతవార్త :

పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ప్రారంభించిందని పలువురు పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని వనిపాకల, నేరడ, ఏపూర్ గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల్లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా నూతనంగా కేంద్రాల్లో చేరిన చిన్నారుల చేత టీచర్లు సోమవారం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులతో పలకపై అక్షరాలను దిద్దించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్యనందిస్తారని, అలాగే పౌష్టికాహారం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, తల్లులకు ఎగ్




బిర్యానీ వడ్డించారు. ఈ కార్యక్రమాలలో ఐసీడీఎస్ వెలిమినేడు సెక్టార్ సూపర్వైజర్ సునిత, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, నేరడ పంచాయతీ కార్యదర్శి మేకల వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం స్వప్న, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు మేడి జానకమ్మ, ఎన్. హంసమ్మ, ధనలక్ష్మీ, పి.అలివేలు మంగమ్మ, సుజాత, జ్యోతి, నాగరాణి, వసంత, నీరజ, లక్ష్మీ పాల్గొన్నారు.

# రైతు వేదికల నందు వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం

ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 16

ఈరోజు కేతేపల్లి మండలంలో సాయంత్రం 4:00 గంటలకు భీమారం, ఇప్పలగూడెం, కేతేపల్లి రైతు వేదికల నందు గల వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ప్రారంభోత్సవం చేయటం జరిగింది, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలానికి సంబంధించి పెట్టుబడి సాయంగా ఇచ్చే రైతుభరోసా నిధులు వ్యవసాయానికి యోగ్యమైన సాగు భూములన్నిటికీ, రాగల తొమ్మిది రోజులలో జమ చేయటం జరుగుతున్నదని తెలిపినారు,రైతులు వరితో పాటుగా ఇతర వాణిజ్య పంటలను పండించి అధిక లాభాలు పొందాలని తెలిపారు,నేల స్థితిగతులను బట్టి అనుకూలమైన పంటలు పండించాలని తెలిపారు,పంట మార్పిడివైపు రైతులను ప్రోత్సాహ పరిచేలా అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కలిగించాలని ఆదేశించారు,ఈకార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటి ఛైర్మన్ గుత్తా మంజుల మాధవ రెడ్డి, కేతేపల్లి శితిదిలీ ఛైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, కేతేపల్లి ప్రత్యేక అధికారి శ్రీ రి హరీష్ ఇంచార్జి తహసీల్దార్ యాకూబ్ సత్తార్, ఎంపీడీఓ శ్రీనివాస రావు,, వివిధ గ్రామాల ఇతర ప్రజా ప్రతినిధులు, రైతుసోదరులు, ఏవో పురుషోత్తం, ఏఈ ఓ బాలరాజు, ఉమేష్, నాగరాజు పాల్గొన్నారు.



# ముగిసిన రెవెన్యూ సదస్సులు

త్రిపురారం. ప్రభాతవార్త:

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా రూపొందించినభూ భారతి (ఆర్ ఓ ఆర్ 2025) చట్టం అమలులో భాగంగా ఈనెల 3 నుండి 16 వరకు చేపట్టిన రెవెన్యూ సదస్సులు సోమవారం కంప సాగర్ లో నిర్వహించిన సదస్సుతో ముగిసినట్లు తహసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 16 రెవెన్యూ గ్రామాలలో తనతోపాటు నా యొక్క తహసిల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అధికారుల బృందం ఆయా రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో పి ఓ టి, సాదా బైనామా, ధరణి పోర్టల్ లో దొర్లిన తప్పుల సవరణ తదితర పలు అంశాలతో అర్జీ గారు రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. ఆ దరఖాస్తులను అంశాల వారీగా క్రో డీకరించి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వాటి పరిష్కారం కొరకుఉన్నతాధికారుల ఆదేశాలకు నివేదించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులలో (1359) దరఖాస్తులు అందినట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట గుండెబోయిన సైదులు యాదవ్, సంతోష తదితరులున్నారు.

# ఓపెన్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

త్రిపురారం. ప్రభాతవార్త:

వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆపివేసిన వారి కొరకు తెలంగాణ సార్వత్రిక స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ట్లు చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్త ఉమ్మడి సైదిరెడ్డి తెలిపారు. సోమవారం సహాయక సమన్వయకర్త మాలోత్ దశరథ్ నాయక్ కలిసి మాట్లాడుతూ 2025 2026 విద్యా సంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఒకే సంవత్సరంలో పూర్తయ్యే ఓపెన్ ఇంటర్ ప్రవేశాల కొరకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనందున ఆసక్తి అర్హత కల అభ్యర్థులు అవసరమైన ధృ వపత్రాలతో తమ పాఠశాలలో సంప్రదించాలని, అదనపు సమాచారం కొరకు 9849573645,8555917912 చరవాణి నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఆత్మీయ సన్మానాన్ని విజయవంతం చేయండి

మాడుగులపల్లి, జూన్ 16(ప్రభాత వార్త

ఎస్ సి వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసిన, ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు, ( వివిచ్ పిఎస్) వికలాంగుల హక్కుల పోరాట సమితి, రాష్ట్ర, జాతీయ కమిటీ ల ఆధ్వర్యంలో జూన్ 19 న, హైదరాబాద్ లోని, నాగోల్ నందుగల, శుభం కన్వెన్షన్ లో జరిగే, ఆత్మీయ సమ్మేళనం నకు, వికలాంగుల పక్షాన భారీ ఎత్తున హాజరై మందకృష్ణ మాదిగ ను సన్మానించాలని పిలుపునిచ్చి న, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల నాయకులు, వీరబోయిన సైదులు యాదవ్ పత్రిక ప్రకటనలో కోరారు

# మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ లక్ష్మి

మాడుగులపల్లి, జూన్ 16(ప్రభాత వార్త



మండలంలోని, పాముల పాడు గ్రామానికి చెందిన లక్కా పాక రాములమ్మ కూతురు, తాటి వసంత, కొంతకాలం క్రితం మరణించగా, పిల్లలను పోషించే స్తోమత తండ్రి లేక పోవడం తో, విద్యార్థులు తమ అమ్మమ్మ లక్కపాక రాములమ్మ ఇంటివద్ద ఉండి చదువుకుంటుండగా,ఆమె ఆర్థిక పరిస్థితి కూడ బాగాలేకపోవడం తో, పిల్లల చదువుల కోసం ఇబ్బందులకు గురవుతున్న, నిశ్విక, వర్షిత్ ల చదువుల కోసం గ్రామ మాజీ సర్పంచ్ యాతం లక్షి మ్మ నరేందర్ రెడ్డి. సోమవారం నాడు 10000 రూపాయల ఆర్థిసాయం అందచేశారు. కార్యక్రమం వారివెంట బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులున్నారు.

# పీజీ కళాశాలలు నాణ్యమైన విద్యను అందించాలి...

ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్.

**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 16** మహాత్మా గాంధీ ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన ద్వారా నాణ్యమైన మానవ వనరులు తయారు చేయాల్సిన బాధ్యత పిజి కళాశాలలపై ఉందని విశ్వవిద్యాలయం పరిధిలోని పీజీ కళాశాలల ప్రిన్సిపాల్ సమావేశంలో ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. 75!! హాజరు నియమాన్ని విధిగా పాటించాలని అందుకు బయోమెట్రిక్ విధానాన్ని సత్వరమే అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మరియు మెంటరింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. విద్యార్థులకు లైబ్రరీ, పరిశోధన సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ వై ప్రశాంతి, డిప్యూటీ డైరెక్టర్ దా జయంతి తదితర అధికారులు కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ కేంద్రాల్లో అన్ని ఖాళీలే- అంతులేని జాప్యం ఇంకెన్నాళ్లో

## ఖాళీల భర్తీపై నెరవేరని మంత్రి హామీ

## స్పష్టతనివ్వని అధికార యంత్రాంగం

భువనగిరి - ప్రభాతవార్త

చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి, గర్భిణీ స్త్రీలు తల్లులకు పోషకాహార సహాయానికి కేంద్ర బిందువుగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు ప్రస్తుతం సిబ్బంది కొరతతో తీవ్రంగా తడబడుతున్నాయి. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్(ఐసిడిఎస్) ప్రాజెక్టుల పరిధిలో ఖాళీల భర్తీ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఫలితంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ఏళ్ల తరబడి ఖాళీల భర్తీలో తీవ్ర జాప్యం కొనసాగుతుంది. ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 4203 కేంద్రాలు కొనసాగుతుండగా, అందులో 288 టీచర్లు, 1179 ఆయా పోస్టులు ఏళ్ల తరబడి నుంచి భర్తీకి నోచుకోకుండా పోయాయి. ఫలితంగా ఐసిడిఎస్ కేంద్రాల నిర్వాహణ అస్తవ్యస్తంగా గ్రామాల్లో సిబ్బంది కొరతతో నిర్వహించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఫలితంగా ప్రభుత్వం నిర్దేశించిన లోఆ్యలు నెరవేరకుండానే పోతున్నాయి. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జి ల్లాలో మొత్తం 901 ఐసిడిఎస్ కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఈ కేంద్రాల పరిధిలో 3684 మంది చిన్నారులు 524 మంది గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో పాటు ఇతర సేవలు పొందుతున్నారు. అలాగే వాటి పరిధిలో 901 టీచర్లు, 901 మంది ఆయాలు నిర్వహించాల్సి ఉంది. కాగా ప్రస్తుతం 844 మంది అంగన్‌వాడి టీచర్లు, 638 మంది ఆయాలు విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ జిల్లాలో 57 మంది టీచర్లు, 263 మంది ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే అంగన్‌వాడి ఆయాల పోస్టుల్లో 29 శాతం, టీచర్ పోస్టుల్లో సుమారు 6 శాతం ఖాళీలు కొనసాగుతున్నాయి. వాస్తవంగా జిల్లాలో నాలుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు కొనసాగుతున్నాయి. అందులో ఆలేరు ప్రాజెక్టు పరిధిలో ఆరు టీచర్లు, 56 ఆయాలు, భువనగిరి ప్రాజెక్టు పరిదిలో నాలుగు టీచర్లు, 49 మంది ఆయాలు, మోత్కూరు ప్రాజెక్టు పరిధిలో 32 టీచర్లు, 62 మంది ఆయాలు, రామన్నపేట ప్రాజెక్టు పరిదిలో 15 టీచర్లు, 96 మంది ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గుండాల, మోత్కూరు, ఆత్మకూర్, వలిగొండ తదితర మండాల పరిధిలో కొన్ని ఐసిడిఎస్ కేంద్రాల్లో పనిచేసే ఆయాలు, టీచర్లు పదవి విరమణ పొందితే పక్కా గ్రామాల్లోని ఆయాలు వచ్చి కేంద్రం నడపాల్సిన దుస్థితి నెలకొన్నట్లు తెలుస్తుంది. అధికారంలోకి రాగానే తమ ప్రభుత్వం ఐసిడిఎస్‌లో ఖాళీలను భర్తీ చేస్తామని హామీలతో పాటు ఏడాది కింద సాక్షాత్తు ఆ శాఖను పర్యవేక్షించే మంత్రి సైతం ఇచ్చిన హామీ నెరవేరకుండా తీవ్ర జాప్యం జరుగుతంది. ఇదిలా ఉండగా సూర్యాపేట జిల్లాలో 1209 ఐసిడిఎస్ కేంద్రాలు ఉండగా వాటి పరిదిలో 78 మంది టీచర్లు, 274 మంది ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ జిల్లాలో కొనసాగుతున్న ఐదు ప్రాజెక్టుల పరిధిలో 45177 మంది చాన్నారులు, 5220 మంది గర్భిణీలు పౌష్టికాహారంతో పాటు ఇతర సేవలు పొందుతున్నారు. ఇదే నల్లగొడం జిల్లా పరిధిలో 2093 ఐసిడిఎస్ కేంద్రాలు కొనసాగుతుండగా, 153 మంది టీచర్లు, 642 ఆయా పోస్టులు ఏళ్ల తరబడి నుంచి ఖాళీగానే ఉన్నాయి. ఈ జిల్లాలో 9 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఐసిడిఎస్ కేంద్రాలు కొనసాగుతున్నాయి. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఐసిడిఎస్ కేంద్రాల్లో నెలకొన్న ఖాళీలను భర్తీ చేయడానికి జరుగుతున్న జాప్యంపై క్షేత్ర స్థాయి నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# హస్తకళల కేంద్రాన్ని సందర్శించిన ట్రైనీ ఐఎఎస్ అధికారులు

చౌటుప్పల్, జూన్ 16 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలోని టైక్స్‌లైట్స్ పార్కులోని మినీ క్రాఫ్ట్ హస్తకళల కేంద్రాన్ని ఐదు రాష్ట్రాలకు చెందిన ట్రైనీ ఐఎఎస్ అధికారులు సౌరభ్ శర్మ, సలోని చాబ్రా, హర్ష చౌదరి, కర్లాన్ చిగ్తీ, యూన్వి, కొయ్యడా ప్రణయ్‌కుమార్‌ల ప్రతినిధుల బృందం సోమవారం సందర్శించారు. భారతీయ ప్రాచీన హస్తకళలైన బ్లాక్ ప్రింటింగ్ స్క్రీన్ ప్రింటింగ్ బాతిక్ ప్రింటింగ్, టై అండ్ డై పద్దతిలో నూలు వస్త్రాలను తయారు చేసే పద్దతిని పరిశీలించారు. తెలంగాణ క్యాడర్‌కు కేటాయించిన 2024 ట్రైనీ ఐఎఎస్‌ల బృందం హైద్రాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అబివృద్ధి సంస్థలో శిక్షణలో తెలంగాణ దర్శన్‌లో భాగంగా క్షేత్ర



స్థాయి పర్యటనలో భాగంగా సందర్శించినట్లు తెలిపారు. పర్యావరణానికి హాని కలగకుండా నూలుతో తయారైన వస్త్రాలపై, ప్రకృతి నుంచి సేవకరించిన రంగులతో తయారు చేసిన వస్త్రాలు ధరించడం వల్ల ప్రజల ఆరోగ్యానికి సైతం మేలు జరుగుతుందని వారు తెలిపారు. ప్రాచీన భారతీయ హస్తకళలకు పూర్వవైభవం తీసుకురావాలనే సంకల్పంతో టెక్స్‌టైల్స్ పార్కులో మిమి క్రాఫ్ట్స్ పేరుతో హస్తకళలల కేంద్రాన్ని ప్రారంబించామని, మరికొందరికి



ఉపాధి కల్పిస్తున్నామని కేంద్ర వ్యవస్థాపకుడు ఫ్యాషన్ డిజైనర్ కె.కృష్ణమూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నిర్వాహకురాలు పుష్పలత, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నోడల్ అధికీఆరి డా॥శ్రీనివాస్ పెద్దబోయిన, చేనేత జౌళీ శాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాస్, రెవిన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాణాల రాంరెడ్డి, మల్కాపురం పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

చౌటుప్పల్, జూన్ 16 ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్స వ వేడుకలను జులై 7న గ్రామా గ్రామాన ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి పిలుపునిచ్చారు. తాళ్లసింగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎర్ర శంకర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దొనకొండ కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సుక్క నర్సింహా, ప్రధాన కార్యదర్శిగా దొనకొండ అనిల్, సహాయ కార్యదర్శిగా దొనకొండ మధు, కోశాధికారిగా ఊదరి సురేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొడ్డు శ్రావణ్‌కుమార్, దొనకొండ కృష్ణ, ఊదరి నర్సింహా, సుక్క కృష్ణ, దొనకొండ సురేష్, ఊదరి మారయ్య, యాదయ్య, సంజీవ,



దొనకొండ అనిల్, సుక్క విగ్నేష్, శంకర్ తదితరులున్నారు.

# మండలంలో రైతు నేస్తం

.హుజూర్నగర్ రూరల్, ,ప్రభాత వార్త

మండలంలోని బూరుగడ్డ, లింగగిరి గ్రామాలలోని రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడిన కార్యక్రమాన్ని అధికారులు, రైతులు సోమవారం వీక్షి ంచారు. రైతు భరోసా నిధులు విడుదల చేశామని, రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు ఎరువులు ,విత్తనాలు,



యంత్రాలు ,రుణాలు, రుణమాఫీలు అన్ని రైతులకు సకాలంలో అందజేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో తాసిల్దార్ నాగార్జున్ రెడ్డి, ఎంపీడీవో లావణ్య, మాజీ ఎంపీపీ గు డెపు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్లు దొంగరి వెంకటేశ్వర్లు,కట్ట గోపాలరావు ,రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి ్మ, ఎఈఓ ముస్తఫా, పర్వీన్, ఎరగని గురవయ్య ,రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్




# సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలపాలిట వరం



చండూరు రూరల్,16జూన్,ప్రభాతవార్త:

సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలపాలిట వరమని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓకారం అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండలంలోగల ఇడికుడ గ్రామానికి చెందిన బోయపల్లి కల్పన,గౌని భాగ్యమ్మలకు అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పంతంగి గిరిగౌడ్, తుమ్మలపల్లి దేవస్థానం డైరెక్టర్ బోయపల్లి రాములు,పడమటితాళ్ల మాజీ సర్పంచ్ మేకల వెంకన్న,తిప్పర్తి పాండు,సిపిఐ నాయకులు తిప్పర్తి రాములు,తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో అధికారుల నిర్లక్ష్యం

చండూరురూరల్,16జూన్,ప్రభాతవార్త:



మండలంలోగల కొండాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ప్రజలనుండి తీసుకుంటున్న ధరఖాస్తుల అనంతరం తిరిగి ధరఖాస్తు దారునికి ఇచ్చే రసీదులో మండల రెవెన్యూ అధికారి సంతకం మాత్రమే పెట్టి ఇస్తున్నారని, కనీసం అధికారి స్టాంపుకానీ ,కార్యాలయ స్థాంపుకానీ వేయడంలేదని బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి ఆరోపించారు.రెవెన్యూ సదస్సుకు వచ్చిన కొంతమంది తహసీల్దార్‌ను అడగగా,సంతకం పెట్టానుకదా స్టాంపు అవసరంలేదు అని సమాధానం ఇచ్చారని తెలిపారు.దీంతో అధికారుల నిర్లక్ష్యం స్పష్టమవుతుందన్నారు.తెలంగాణప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు.తక్షణమే జిల్లా అధికారులు స్పందించాలని కోరారు.

# అమ్మమాట అంగన్వాడీ బాట



చండూరు,16జూన్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో సోమవారం అంగన్వాడీ కేంద్రాలలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో సిడిపివో లావణ్యకుమారి,ఏసిడిపివో వెంకటమ్మ,అంగన్వాడీ సూపర్వైజర్ యాదమ్మలు పాల్గొని మాట్లాడుతూ మూడు నుంచి 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని పిల్లల తల్లులను కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందించడంతోపాటు ఆటపాటలతో విద్యను నేర్పిస్తారని తెలిపారు.అదేవిదంగా ఎగ్‌బిర్యాని పెట్టడం జరుగుతుందని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత,కేదారి జగదీశ్వరి,విజయనిర్మల,మణెమ్మ,సునీత,ఆయాలు కృష్ణవేణి,సరస్వతి,సంధ్య, మునిషా పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జూన్ 16

రైతు భరోసా కింద 9 రోజుల్లో రాష్ట్రంలోని రైతాంగం అందరికీ 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ .రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదికల ద్వారా నిర్వహించిన "రైతు నేస్తం" కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతులను రాజుగా చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేయడంలో భాగంగా రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు.రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల నిధులను రైతుల ఖాతాలలో జమ చేస్తామని చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావ్ మాట్లాడారు. కాగా చింతపల్లి మండలం నసర్ల పల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు బిక్కని రాణమ్మ రాష్ట్ర ముఖ్యమంత్రి తో ముఖతా ముఖి మాట్లాడుతూ తనకు నాలుగు ఎకరాల పొలం ఉందని, సన్న వడ్లు వేయడం జరిగిందని, 8 పుట్లు పండిందని, ప్రభుత్వం తనకు 1,80000 రుణమాఫీ చేసిందని, బోనస్ కింద 15000 వచ్చిందని, 17వేల 100 రైతు భరోసా వచ్చిందని తమ కుటుంబం అందరూ సంతోషంగా ఉన్నారని, తనకు ఇద్దరు పిల్లలని, చదువు తున్నారని ప్రభుత్వం తమను ఇలాగే ఆదుకోవాలని, రైతు భరోసా, బోనస్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ముఖ్యమంత్రి రాణమ్మ తో మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలని, చదువుకుంటే నే భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 1600 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ప్రారంభించారు. కాగా రైతు నేస్తం కార్యక్రమానికి రాష్ట్రస్థాయిలో పలువురు మంత్రులు, కార్పొరేషన్ల చైర్మన్లు ఎంపీలు ఎమ్మెల్సీలు, వ్యవసాయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ జానయ్య వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొనగా,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ,దేవరకొండ ఆర్డీవో రమానారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్,మండల వ్యవసాయ అధికారి, ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు రైతు వేదిక పక్కనే గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఇక్కడ 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉండగా, అవన్నీ శిథిలావస్థకు రాగా రాగా వాటిని మరమ్మత్తు చేయించి లబ్ధిదారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు కోరగా, ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని కలెక్టర్ తెలిపారు . ఆ తర్వాత పక్కనే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు పరిశీలించారు. లబ్ధిదారులు మమ త తో మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇంటిని పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు





# మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ ను వేరే ప్రాంతానికి తరలించాలని గ్రామా ప్రజల వినతి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి

**నల్గొండ కలెక్టరేట్ జూన్ 16, ప్రభాతవార్త:** నల్గొండ మండల పరిధిలోని చందనపల్లి గ్రామ శివారులో గల మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ పొగతో సమీప గ్రామాలైన చందనపల్లి, పెద్ద సూరారం, ఖాజీ రామారం, తానేదారుపల్లి గ్రామాల ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ పొగతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి బాధిత గ్రామాల ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి కి వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ పొగతో సమీప గ్రామాల ప్రజలు శ్వాసకోస, వాంతులు తల తిరగడం జ్వరాలతో పలు ఇబ్బందులు పడుతున్నారని, నల్గొండ నుండి నకిరేకల్ వెళ్లే ప్రయాణికులు డంపింగ్ యార్డ్ పొగ వలన దారి కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డుపై కుక్కలు ఉండడంతో చాలామంది వాహనదారులు కిందపడడం జరిగిందని అన్నారు. అదేవిధంగా సమీప గ్రామాల రైతులు పంట పొలాలపై పొగ బూడిద పడడంతో పంట చేలు దిగుబడి తగ్గిపోతుందని డంపింగ్ యార్డ్ తో గాలి, నీరు కలుషితమవుతుందని తెలిపారు. అంతేకాకుండా మంచినీటి సరఫరా ఉదయ సముద్రం రిజర్వాయర్ ద్వారా పట్టణానికి పల్లెలకు సరఫరా కావడంతో పొగతో పాటు బూడిద రిజర్వాయర్ పైన పడి నీరు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. సమీప గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని డంపింగ్ యార్డును వేరే ప్రాంతానికి తరలించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి పెండెం రత్నమాల పాండు, తంగెళ్ల అంతిరెడ్డి, సంజీవరెడ్డి, చింతపల్లి గోపాల్, పెద్ది గోవర్ధన్ తదితరులు ఉన్నారు.



# తహశీల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

*డిండి, జూన్ 16, ప్రభాతవార్త*



గుండ్లపల్లి డిండి రైతులు సోమవారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు తమ సొంత పట్టా భూములను కార్యనిర్వాహక ఇంజనీరు (ఇరిగేషన్ డిపార్ట్మెంట్ )పేరు మీద ఉన్న మా వ్యవసాయ భూములను తిరిగి రైతుల పేరు మీదకి మార్చాలని డిమాండ్ చేస్తూ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి వినతిపత్రం సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా కి అందజేశారు. తమ భూములు తమ పేరు మీదుగా మార్చే వరకు నిరసనలు తెలియజేయడం, వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కాయితి శేఖర్ రెడ్డి , ఐలేష్, నల్లగంతుల రవి, కాంపల్లి గెల్వయ్య, మూడవత్ కిషన్, చంద్రయ్య, మహిళలు హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదిక లో రైతు నేస్తం

**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 16**



నిడమనూరు మండలం, నిడమనూరు ఊటుకూరు, రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ని మండల అగ్రికల్చర్ అధికారి మునికృష్ణయ్యతో కలిసి నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకసత్యం ప్రారంభించారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని మండలం లోని రైతులందరూ వీకించే విధంగా రైతు వేదిక, నిడమ నూర్, ఊటుకూర్ వీడియో కాన్ఫరెన్స్ అవసరమైన అన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రైతు లందరూ సద్వినియోగం చేసుకునే విధంగా వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆధునిక పంటల సాగు, సాంకేతిక వ్యవసాయ సాగు తదితర అంశాలపై ఉషా శాస్త్రవేత్తలు రైతులకు ఒకప్పుడు సూచనలు సలహాలు రాష్ట్ర ప్రభుత్వం రైతులు అమలు చేయు చున్న రైతు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై తెలియజేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ నుండి విద్యాలయం నుండి రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిడమనూర్ మండలంలోని రైతులందరూ వీకించే విధంగా నిడమనూరు, ఊట్కూరు గ్రామాల్లోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జై కృష్ణయ్య శివ మారయ్య,, కొండ శ్రీనివాస్ రెడ్డి నర్సింగ్, విజయ్ కుమార్ గౌడ్, నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, ఏఈఓ విజయ్ చంద్ర, ఏఈఓ క్రాంతి కుమార్, ఏఈఓ మహేష్, సత్యనారాయణ, చరక శ్రీను, నరసింహారెడ్డి, నాగార్జున రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# బాధితులకు పట్టా పాసుబుక్కులు అందజేయాలి

## నల్గొండ ఆర్డీవో వినతి పత్రాన్ని అందజేసిన రైతులు,నాయకులు



**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 16** ఎల్లారెడ్డిగూడెం శివారులోని సర్వే నెంబర్ 399,411,414, 415,425, 426,4 44,ప్రభుత్వ భూమి ఈ భూమి గత 4050 సంవత్సరాల క్రితం భూమిలేని దళిత,బడుగు, బలహీన వర్గాలకు తల ఎకరం చొప్పున 69 మందికి అప్పటి ప్రభుత్వం అసైన్మెంట్లో పెట్టి వీరికి భూమి చూపించడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు రైతులు ఆ భూమిని సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. 2008లో రాజీవ్ స్వగృహ పేరుతో రైతులను మభ్యపెట్టి పాస్ పుస్తకాలు తీసుకోవడం జరిగింది. అందులో కొంత మంది రైతులు మాకు న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించడం జరిగింది. ఇందులో కొంతమంది రైతులు చనిపోవడం జరిగింది. అయినప్పటికీ వారి కుటుంబాలు ఆ భూమిని సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కొంతమంది రాజకీయ నాయకులు వారి లబ్ధి కోసం రైతుల్ని నమ్మించి మీకు పాస్ పుస్తకాలు ఇప్పిస్తాము మీరు కోర్టులో రాజిపడాలని ఒత్తిడి చేస్తున్నారు. ఈ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం మార్చుకోవాలని చూస్తున్నారు.రైతులు మాత్రం అస్సలు ఒప్పుకునే ప్రసక్తి లేదని మాకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని మాకు పాసు పుస్తకం ఇచ్చి రైతు బంధు, రైతు బీమా వర్తించేలా చూడాలని ఈరోజు నల్లగొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆ నిరుపేద కుటుంబా లకు పక్కా పాస్ పుస్తకాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్య క్రమంలో నాయకులు మాజీ ఎంపిటిసి కుమ్మరి శంకర్,గాదె నరసింహ, దండు రవి, దండు నాగరాజు,శ్రీను, దండు శంకర్, దండు శంక రయ్య, అంతటి సత్యనారాయణ, మడగొని సైదులు,విద్యార్థి సంఘం నాయకుడు వాడపల్లి నవీన్,బాధితులు గంధం లింగయ్య,ఏర్పుల ఎల్లమ్మ, పిట్టల శంకర్,గంగాదేవి సత్తయ్య, బండారు శంకర్,బొంగు లింగయ్య, చిక్కుల వెంకన్న,దండు లింగయ్య, దాసరపు రమేష్, దండు లింగయ్య, పట్ల ఎల్లయ్య, రైతులు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు

# రైతు నేస్తం రైతులకు ఎంతో మేలు

## చిట్యాల తహసీల్దార్ జి. కృష్ణ నాయక్

*చిట్యాల రూరల్, జూన్ 16, ప్రభాతవార్త*



రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలందించడం కోసం రైతు నేస్తం కార్యక్రమం ఎంతగానో మేలు చేస్తుందని తహసీల్దార్ జి. కృష్ణ నాయక్ అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన రైతు నేస్తం ప్రారంభోత్సవం సందర్భంగా వీడియా కాన్ఫరెన్స్ ద్వారా సీఎం ప్రసంగాన్ని రైతులు, అధికారులతో కలిసి ఆయన వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసారం అయ్యే వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, సలహాల మేరకు పంటలను పండించి అధిక దిగుబడులను సాధించే విధంగా రైతులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డైరెక్టర్ కోనేటి యాదగిరి, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు గుత్తా యాదగిరి రెడ్డి, అద్దెల లింగారెడ్డి, పల్లపు బుద్ధుడు, గొలనుగొండ దశరథ పాల్గొన్నారు.